ఫిబ్రవరి 2025

# చైతన్యం

సంకల్ప బలం

రు. 20/-

సామాజిక విలువల మాసపత్రిక



## ప్రపంచ అగ్రనేతల సఖ్యత

RNI No. TELTEL/2011/39497 FEBRUARY2025 POSTAL NO. HSE/1043/2017-1
Date of Publication:1st February Date of Posting:8th February




తెలంగాణ శకటం




ఆంధ్రప్రదేశ్ శకటం

Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001




# చైతన్యం
సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

ఫిబ్రవరి 2025

సంపుటి -14 సంచిక - 5



వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| కేంద్రీయ బడ్జెట్ | 7 |
| వార్తా విశేషాలు | 9 |
| బ్రహ్మ ఖండం | 36 |
| జ్యోతిర్లింగ యాత్ర | 39 |
| కలియుగ ప్రత్యక్ష దైవం | 44 |
| జర్నలిస్టుల ఆందోళన | 45 |
| సిరివెన్నెలతో నా అంతరంగం | 46 |
| గళ్ళ నుడికట్టు | 48 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కలిసిరండి

'అమ్ జెన్' సైట్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి పరిశ్రమలు కలిసి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రం ఇప్పటికే లైఫ్ లైసెన్స్, ఫార్మా, బయోటెక్ రంగాల్లో అగ్రగామిగా ఉందని, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి సాధించే లక్ష్యంతో అడుగులేస్తోందని, చైనా ప్లస్ వన్ గమ్యస్థానంగా, ప్రపంచంలోని గొప్ప నగరాల్లో ఒకటిగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

ఎస్ ఎల్ బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కికున్న ఎనిమిది మంది ...

బురదలో కూరుకుపోయారన్న అనుమానాలు

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట శివారులో ఉన్న ఈ ప్రాజెక్టు పనుల్లో శనివారం ఉదయం సొరంగం పైకప్పు కూలి గల్లంతై లోపల చిక్కుకుని, వారు ఎక్కడున్నారో ... ఎలా ఉన్నారో అనే ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. బాధితులు సొరంగం చివరి పాయింట్ వద్ద విధులు నిర్వర్తిస్తుండగా ఒక్కసారిగా బురద నీళ్ళు కుమ్మరించి పడ్డాయి. బాధితులు సురక్షితంగా ఉన్నారనే ఆశాభావంతో సైన్యం, ఎన్ డీ ఆర్ ఎఫ్ దళాలు, రక్షణ చర్యలను ముమ్మరం చేశాయి. సొరంగం లోపలి వరకు చొచ్చుకెళ్లినా, బోరింగ్ యంత్రం ఉన్న చోటుకు మాత్రం సిబ్బంది వెళ్లలేక పోతున్నారు. పోలీసు జాగిలాన్ని కూడా వినియోగిస్తున్నారు.కొద్ది దూరం వరకు జాగిలాన్ని తీసుకెళ్లామని, నీరు ఉండడంతో తిరిగి వెనక్కి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది జాడ ... మూడు రోజులు గడచినా తెలియరాలేదు. కానీ టన్నెల్ బోరింగ్ యంత్రం ఉన్న చోటుకు మాత్రం సిబ్బంది వెళ్లలేక పోతున్నారు.

ఎస్ ఎల్ బీసీ సొరంగం కుప్పకూలి 8 మంది ఆచూకీ తెలియని విపత్కర పరిస్థితులలో ... ప్రమాద ఘటనపై చర్యలను పట్టించుకోకుండా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మునిగితేలుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. జరిగిన దుర్ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రికే సీరియస్ నెస్ లేకపోతే ... ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటుందని ఓ ప్రకటనలో ప్రశ్నించారు.

ఉప ముఖ్యమంత్రి సైట్ తో పాటు పలు ప్రభుత్వ సైట్లపై హ్యాకర్ల దాడి

తెలంగాణ రాష్ట్రంలో సైబర్ దాడులు పెరిగాయని, ప్రభుత్వ సైట్లను లక్ష్యంగా చేసుకుని హ్యాకర్లు చెలరేగిపోతున్నారని, క్విక్ హీల్ టెక్నాలజీస్ అనే సంస్థకు చెందిన సీక్రెట్ విభాగం ఆసక్తికర విషయాలను వెలుగులోకి తీసుకొచ్చింది. 'తెలంగాణ సైబర్ థ్రెట్ రిపోర్ట్ 2025 పేరుతో రూపొందించిన ఈ నివేదిక ప్రకారం .. గతేడాది దేశంలో గుర్తించిన మాల్వేర్ దాడుల్లో 23%తెలంగాణ పరిధిలో చోటుచేసుకున్నాయి. రాష్ట్రంలో రోజుకు 47 ర్యాన్సమ్ వేర్ దాడులు జరిగాయి. గతేడాది మొత్తం 17, 505 సైబర్ దాడి ఘటనలు నమోదుకాగా, బాధిత సైట్లలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సైట్ కూడా ఉంది.

ఆంధ్రప్రదేశ్ వార్తలు:

7 నెలల తర్వాత అసెంబ్లీ సమావేశాలకు హాజరైన వైకాపా శాసన సభా పక్ష నేత జగన్

11 నిమిషాల ముచ్చట

7 నెలల విరామం తర్వాత అసెంబ్లీ సమావేశాలకు హాజరైన వైకాపా శాసనసభాపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారు. అందులో గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగులుతూ తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ నినాదాలతో ఆందోళన చేయడం జరిగింది. పార్టీ ఎమ్మెల్యేలతో, ఎమ్మెల్సీలతో కలిసి ఉదయం 9. 58 గంటలకు సభ లోపలకు వచ్చి , 10. 09 గంటలకు జగన్ బయటకు వెళ్లిపోయారు. ఆ కొద్ది సమయమూ ... తమను ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాలంటూ ఆందోళన చేయడానికే పరిమితమయ్యారు.

ప్రతిపక్ష హోదా ఇవ్వనపుడు సభకు వెళ్లడం ఎందుకు? వైకాపా అధ్యక్షుడు జగన్

ప్రతిపక్ష నేత హోదా ఇవ్వనప్పుడు సభకు వెళ్లి మాత్రం ఏం మాట్లాడగలం? హోదా ఇవ్వనంతవరకు సభకు వెళ్లనవసరం లేదు అని ఎమ్మెల్యేలు మీడియా ద్వారానే మాట్లాడాలి అని వైకాపా అధ్యక్షుడు జగన్ .. పార్టీ ఎమ్మెల్యేలకు స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇంతకూ ముందు తాను ప్రకటించినట్టుగానే అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు మీడియా ముఖంగానే మాట్లాడాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు.

తెదేపా, వైకాపా సభ్యుల వాగ్వాదం - శాసన మండలిలో గందరగోళం

గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఏపీ శాసన మండలిలో గందరగోళం నెలకొంది. కొత్త ప్రాజెక్టు వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి లోకేష్ తెలుపగా, 4 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని ముందే ఎలా చెప్పారని, ప్రతిపక్ష నేత బొత్స సత్యన్నారాయణ ప్రశ్నించారు. పెట్టుబడులు పెట్టగానే ఉదోగాలు వస్తాయని తాము చెప్పట్లేదని.... పరిశ్రమలు వచ్చిన తర్వాత రెండు మూడేళ్ళలో ఉద్యోగావకాశాలు వస్తాయని లోకేష్ బదులిచ్చారు.

జాతీయ వార్తలు:

మహా శివరాత్రి వేళ .. ప్రయాగరాజ్ నుంచి 350 రైళ్లు

కుంభమేళాలో భాగంగా మహా శివరాత్రి రోజు చివరి అమృతస్నానం ఆచరించేందుకు కోట్లాది మంది ప్రయాగ్ రాజ్ చేరుకుంటున్నారు. యూపీ సహా పొరుగు రాష్ట్రాల్లో రైల్వే స్టేషన్లు క్రిక్కిరిసి పోతున్నాయి. పుణ్యస్నానాలు ఆచరించిన తర్వాత లక్షలాదిమంది తిరుగుముఖం పట్టనున్నారు. దీంతో అప్రమత్తమైన రైల్వే శాఖ .. ప్రయాగ్ రాజ్ నుంచి దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుంచి 350 రైళ్లను నడిపేందుకు సిద్ధమైంది. మౌని అమావాస్య నాడు 360 రైళ్లను నడిపించినట్లు రైల్వే శాఖ పేర్కొంది. అదే మాదిరిగా మహా శివరాత్రి రోజు కూడా భారీ సంఖ్యలో ప్రయాగ్ రాజ్ కు తరలి వస్తారని 350 రైళ్లను నడిపేందుకు సిద్ధమైంది.

కుంభమేళాలో 15 వేల మందితో పారిశుధ్య నిర్వహణ --- గిన్నిస్ రికార్డు దిశగా

ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న కుంభమేళా కు పెద్ద ఎత్తున, దాదాపు 60 కోట్లకు పైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. దాదాపు 15 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు చీపురు పట్టి, గిన్నిస్ రికార్డు లక్ష్యంగా క్లీన్ డ్రైవ్ ను నిర్వహించారు. రికార్డుకు సంబంధించిన తుది నివేదిక మూడు రోజుల్లో వెలువడనున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

భారత్ పై వ్యతిరేక వ్యాఖ్యలు మానుకోవాలి ---- బంగ్లాదేశ్ కు జై శంకర్ హెచ్చరిక

ప్రతిదానికి భారత దేశమే కారణమంటూ, బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వం లోని నాయకులు ఆరోపించడం మానుకోవాలని విదేశాంగ మంత్రి జై శంకర్ మండిపడ్డారు. 1971 నుంచి బంగ్లాదేశ్ తో మంచి సంబంధాలు ఉన్నాయి. ఇటీవల నాయకులు ప్రతి దానికి భారత్ ను నిందించడం చూస్తే చాలా హాస్యాస్పదంగా ఉంటునాయి. మేము బంగ్లాతో మంచి సంబంధాలు కోరుకుంటున్నాము, వారు ఢిల్లీతో ఎలాంటి సంబంధాలు కావాలనుకుంటున్నారో వారే నిర్ణయించుకోవాలని జై శంకర్ ఓ బహిరంగ కార్యక్రమంలో పేర్కొన్నారు.

మానవ అక్రమ రవాణాపై ఉక్కుపాదం ... 1200 ట్రావెల్ ఏజెన్సీ లపై దాడులు

అక్రమంగా విదేశాలకు పంపించే ట్రావెల్ ఏజెన్సీలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఇటీవలే పదుల సంఖ్యలో ఏజెన్సీల లైసెన్సులను రద్దు చేసిన ప్రభుత్వం ... తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా ట్రావెల్ ఏజెన్సీల్లో సోదాలు నిర్వహించింది. 200 లకు పైగా సంస్థలపై దాడులు చేయగా .. ఏడుగురు ఏజెంట్లను అరెస్ట్ చేసినట్లు వెల్లడించింది. విదేశాల్లో స్థిరపడాలనుకునే యువత ట్రావెల్ ఏజెంట్ల చేతుల్లో మోసపోయామని, భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి అక్రమ మార్గాల్లో విదేశాలకు పంపించారంటూ బాధితులు

వాపోయారు. అనైతిక పద్ధతుల్లో విదేశాలకు పంపించే ఏజెంట్లను గుర్తించి, వారి లైసెన్సులను రద్దు చేసే పనిలో నిమగ్నమైంది.

అంతర్జాతీయ వార్తలు :

299 మంది రోగులపై అత్యాచారం ... పిల్లల్నీ వదల్లేదు : మాజీ సర్జన్ పైశాచికం

ఫ్రాన్స్ లో దాదాపు 300 మంది చిన్నారులపై అమానుషంగా లైంగిక దాడికి పాల్పడ్డాడో ఓ మాజీ సర్జన్. ఆ దారుణాలను కోర్టులో అంగీకరించాడు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్నా ఓ వ్యక్తి , తన వద్దకు వచ్చే రోగులకు వైద్యం చేసి నయం చేయాల్సింది పోయి, వారిపై అత్యాచారాలకు పాల్పడ్డాడు. అలా తన సర్వీస్ లో ఏకంగా 299 మంది రోగులపై మూడు దశాబ్దాల పాటు అత్యాచారానికి పాల్పడ్డాడు. అందులోనూ ఎక్కువ మంది చిన్నారులే. ఫ్రాన్స్ లో ఆలస్యంగా వెలుగు చూసిన ఈ కేసులో నిందితుడైన 74 ఏళ్ల జోయెల్ లి స్కార్నెక్ పై విచారణ కొనసాగుతోంది. ఈ కేసును మరింత లోతుగా దర్యాప్తు చేయగా ... అతడి పాపాల చిట్టా బయట పడింది. 2020 లో కోర్టు జోయెల్ ను దోషిగా తేల్చి 15 ఏళ్ల జైలు శిక్ష విధించింది.

ఒహాయో గవర్నర్ పోటీకి సిద్ధమైన వివేక్ రామస్వామి

భారత సంతతి అమెరికన్ సిన్సినాటిలో జన్మించిన బయోటెక్ పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామి (39) ఒహాయో గవర్నర్ గా పోటీ చేసేందుకు సర్వ సన్నద్ధమయ్యారు. తన ప్రచారాన్ని సిన్సినాటి లో ప్రారంభించ-నున్నారు. ఒహాయో అటార్నీ జనరల్ దవేయోస్ట్ కూడా ఈ పదవికి పోటీ పడుతున్నట్లు జనవరిలో ప్రకటిం-చారు. అపలాచియాకు చెందిన నల్లజాతి పారిశ్రామిక వేత్త హీథర్ హిల్, వైద్య విభాగం మాజీ డైరెక్టర్ డాక్టర్ ఏమీ ఏక్టన్ (డెమోక్రాట్) గవర్నర్ పదవి బరిలో దిగుతున్నారు.

చైతన్యం :

రైల్ల ప్రయాణాల్లో గాని, ఫ్యాక్టరీల్లో గానీ అనేక చోట్ల ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి. ఇటు ప్రభుత్వం కానీ, ప్రజలు కానీ ముందుగా జాగ్రత్తలు తీసుకోక, అజాగ్రత్తగా, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ ఉండడం జరుగుతోంది. ఉదాహరణకి రైల్వే స్టేషన్లో ఏ ప్లాట్ ఫామ్ వద్దకు ఏ రైలు రావలసి ఉందో, ముందుగా ఆ రైల్వే శాఖ ఎందుకు చెప్పలేక పోతోంది? ప్రజలు వెళ్ళవలసిన రైలు వేరే ప్లాట్ ఫామ్ వద్దకు వస్తుందని, రైల్వే శాఖ ఆఖరి నిమిషంలో ఎనౌన్స్ చేస్తే, సామాన్లతో, పిల్లలతో, అలాగే పెద్ద వారు ఎలా పరుగులు పెట్టి రైలును అందుకోగలరు? ఆ తోపుళ్ళల్లో చనిపోయే వారికి, దెబ్బలు తగిలేవారికి బాధ్యత ఎవరిది? ప్రజల దగ్గర నుండి వసూలు చేయగా, పన్నుల రూపంలో వచ్చిన డబ్బు ఉంది కదా అని తలో కొంచెం ఇచ్చేశాం అంటే సరిపోతుందా ప్రభుత్వానికి? వారి కుటుంబాలకు జీవితాంతం ఎవరు బాధ్యులు?

అలాగే పవర్ కి సంబంధించిన ఫ్యాక్టరీల్లో , అనేక ఫ్యాక్టరీల్లో కార్మికులు రకరకాల సమస్యలు ఎదుర్కొం-టారు. నాణ్యమైన మిషన్లు వాడుతూ, ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ, రిపేర్లు నిర్వహించాలి. అలా కొన్ని చోట్ల చెయ్యక, ప్రాణాలు కోల్పోయేవారు కూడా ఎందరినో మనం చూస్తూ ఉంటాము . బాధితులంతా జీవితాంతం కుటుంబ సభ్యులను కోల్పోవడమే కాక, అనేక సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు . అత్యంత బాధాకరమైన వీరినందరినీ దృష్టిలో పెట్టుకుని, ముందుగానే నివారణ చర్యలు చేపట్టాలని చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది.



అలాగే ధర్మానికి ప్రతిరూపమైన మన భారతదేశాన్ని అప్రతిష్టపాలు చేస్తూ, దొంగ-చాటుగా విదేశాలకు ప్రజలు వెళ్ళవలసిన అవసరం ఏమిటి? ప్రభుత్వం యువతకు అండగా నిలబడి, మన దేశంలోనే యువతకు అవకాశాలు కల్పించి వారికి విదేశా-లకు వెళ్లాలనే వ్యామోహం దూరం చేసి, వారి నైపుణ్యంతో మన దేశ అభివృద్ధి, పేరు ప్రఖ్యాతులను పెంచే వైపుగా దిశానిర్దేశం చేస్తుందని ఆశిస్తూ..

సర్వేజనా సుఖినోభవంతు

తీగవరపు శాంతి

# కేంద్ర బడ్జెట్ 2025-26



కె రామానందం



కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖా మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ఫిబ్రవరి 1 వ తారీకున ఎనిమిదవ సారి బడ్జెట్ ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించారు. ప్రధాని ఆకాంక్ష 'వికసిత భారత్' మేరకు 2025-26 సంవత్సరానికి రూ.50.65 లక్ష కోట్ల వ్యయ బడ్జెట్ రూపొందించింది. ఆర్థిక లోటు జి డి పి లో 4.4 శాతానికి పరిమితం అవుతుందని అంచనా వేసింది.

ఈ బడ్జెట్ ప్రధానంగా యువత, అన్నదాతలు, మహిళలుం సూక్ష్మ మధ్య తరగతి పరిశ్రమలు, విద్యుత్ రంగం, పట్టణాభివృద్ధి, గనులు, ఆర్థిక రంగం, నియంత్రణ సంస్కరణలు ఉన్నాయి. వారికి ఊరట కలిగించే శుభవార్త చెప్పారు.

వేతనజీవులకు పన్ను బొనాంజా

ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 12 లక్షల వరకు ఆదాయాన్ని ఆర్జించేవారికి పన్నుభారం లేకుండా చేశారు. దీనికి అదనంగా రూ. 75000 వరకు ప్రామాణిక తగ్గింపు లభిస్తుంది. అంటే ప్రామాణిక తగ్గింపు (స్టాండర్డ్ డిడక్షన్) తో కలిపి రూ. 1275000 వరకు పన్ను (క్రొత్త పన్ను విధానంలో) చెల్లించనవసరం లేదు. రూ. 18లక్షల ఆదాయం ఉన్న వ్యక్తి రూ. 70000 పన్ను ప్రయోజనం పొందుతారు. వార్షిక ఆదాయం రూ. 12 లక్షలు మించితే పన్ను స్లాబులు ఈ విధముగా ఉన్నాయి:

0-4 లక్షలు : పన్ను లేదు.

4-8 లక్షలు : 5% పన్ను

8-12 లక్షలు : 10% పన్ను

12-16 లక్షలు : 15% పన్ను

16-20 లక్షలు : 20% పన్ను 20-24 లక్షలు : 25% పన్ను

24 లక్షల ఆపైన : 30% పన్ను చెల్లించాల్సి వస్తుంది. ఈ బోనాంజాతో కోటిమందికి ఊరట చేకూరనుంది. కేంద్రానికి లక్ష కోట్ల ఆదాయం తగ్గనున్నది.

వృద్ధులకు ఉపశమనం

బ్యాంక్ డిపాజిట్లపై మూలం వద్ద పన్ను కోత (ట్యాక్స్ డిడక్షన్ ఎట్ సోర్స్ - టి డి ఎస్ ) రేట్లను హేతుబద్ధీకరించారు. ప్రస్తుతం రూ. 50 వేలు ఉండగా, దాన్ని లక్ష రూపాయలకు పెంచారు. అలాగే అద్దెలపై వచ్చే ఆదాయం మీద ప్రస్తుతం ఏటా రూ. 2.4 లక్షలుగా ఉన్న పరిమితిని రూ. 6 లక్షలకు పెంచారు.

విదేశీ చెల్లింపులు (లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ - ఎల్ ఆర్ ఎస్) ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 7 లక్షలు దాటితే మూలం వద్ద పన్ను వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ పరిమితి రూ. 10 లక్షలకు పెరిగింది. బ్యాంకుల నుంచి విద్యారుణం తీసుకుని, ఆ మొత్తాన్ని ట్యూషన్ ఫీజు కోసం విదేశాలకు పంపితే ఇకపై ఎలాంటి టి డి ఎస్ ఉండదు.

2024 ఆగస్టు 24, ఆ తర్వాత నుంచి సీనియర్ సిటిజన్లు ఎస్ ఎస్ ఎస్ పథకం నుంచి తీసుకున్న మొత్తానికి ఎలాంటి పన్ను వర్తించదు.

ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసినా, ప్రకటించిన ఆదాయంలో తేడాలుంటే వాటిని సరిచేసుకునే అవకాశాన్ని ప్రస్తుత రెండు సంవత్సరాల వ్యవధిని నాలుగేళ్లకు పెంచారు.

ఎం ఎస్ ఎం ఇ అంకురాలకు అగ్రతాంబూలం

అత్యధిక మందికి ఉపాధి కల్పించే ఎం ఎస్ ఎం ఇ రంగానికి ఈ బడ్జెట్ లో రూ. లక్షన్నర కోట్ల రుణాలు అందించనున్నారు. యువత ఉద్యోగార్థులుగానే మిగిలిపోకుండా తమలోని ఆలోచనలను పెట్టుబడిగా పెట్టి ఎదగటానికి వీలుగా అంకురాలకు రూ. పదివేల కోట్లు అందుబాటులోనికి ఇప్పటివరకు పెద్దగా గుర్తింపు లేని భారతీయ బొమ్మల తయారీదారులకు జాతీయ కార్యాచరణ రూపొందించారు. మేక్ ఇన్ ఇండియా బ్రాండ్ క్రింద ప్రోత్సాహం, సూక్ష్మ, చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు టర్మ్ లోన్ పరిమితిని రూ. 20 కోట్లుగా పెంచనున్నారు.

విద్యారంగం

- వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75000 కొత్త మెడికల్ సీట్ల పెంపు.
-2014 తర్వాత ఏర్పడిన అయిదు ఐ ఐ టి ల్లో కొత్తగా 6500 మందికి చదువుకునేలా మౌలిక వసతులు పెంచనున్నారు. తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది.
-రూ. 500 కోట్ల వ్యయంతో విద్యారంగంలో కృత్రిమ మీద ఉత్కృష్ట కేంద్రాలు రానున్నాయి.
- నైపుణ్యాభివృద్ధి, ఉన్నతవిద్యలో పెట్టుబడులపై దృష్టి సారించేందుకు దేశవ్యాప్తంగా అయిదు జాతీయ నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.
- భారతీయ భాషా పుస్తక పథకం క్రింద పాఠశాలలు, ఉన్నత విద్యాలయ విద్యార్థులకు అన్ని భారతీయ భాషలపై డిజిటల్ పుస్తకాలు అందజేయనున్నారు.

క్యాన్సర్ బాధితులపై కరుణా వీక్షణం

పలురకాల డ్రగ్స్ (36 రకాలు) పై బేసిక్ కస్టమ్ డ్యూటీ (బి సి డి) పూర్తిగా మినహాయించారు. ఫలితంగా ఆయా జబ్బులతో చిత్స పొందేవారికి ఆరీహిక భారం తగ్గనుంది. అన్ని జిల్లా ఆసుపత్రుల్లో వచ్చే మూడేళ్ళలో డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు ఏర్పాటుకానున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 200 వరకు ఏర్పరిచే ప్రతిపాదన.

రైతులపై వరాల జల్లు

రైతులకు ఆరు రకాల కొత్త పథకాలు ప్రవేశపెట్టారు. కిసాన్ కార్డు;ఆ పరిమితిని రూ. 5 కోట్లకు కేటాయించారు. కంది, మినప, ఎర్ర కంది దిగుబడి పెంచడానికి రూ. 1000 కోట్లతో ఆరేళ్ళ మిషన్ చేపడుతున్నారు. వంటనూనెల్లో స్వయం సమృద్ధికి వంటనూనె జాతీయ మిషన్ ను అమలుజేస్తారు. అదే రీతిలో ఐదేళ్ల కాటన్ మిషన్ పనిచేస్తుంది.

చేపలవేట లాభసాటిగా ఉండేలా అండమాన్, నికోబార్, లక్షద్వీప్ ప్రాంతాల్లో ఒక వ్యవస్థ రూపొందిస్తుంది. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనకు నిధులు 64.33% పెంచారు. 1.75 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చేలా ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉన్న 100 జిల్లాల్లో అమలు చేయనున్నారు. గరిష్ఠంగా రూ. 5 లక్షల రుణ పరిమితితో కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వనున్నారు.

నగరాభివృద్ధికి నిర్ణయాలు

- ఉడాన్ పథకం ద్వారా దేశంలో 120 కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తారు.
- నగరాలను, పట్టణాలను వృద్ధికి కేంద్రాలుగా తీర్చేందుకు రూ. లక్ష కోట్లతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ఏర్పాటు చేస్తారు.
- వీధి వ్యాపారులకు పి ఎం స్వాన్ (స్ట్రీట్ వెండర్ ఆత్మానిర్భర్ ) నిధి పథకాన్ని ఉన్నతీకరిస్తూ రూ. 30000 పరిమితితో యూ పి ఐ క్రెడిట్ కార్డులు జారీ చేస్తారు.
- స్వామి (స్పెషల్ విండో ఫర్ ఎఫ్ఫర్డబుల్ అండ్ మిడ్ ఇన్కమ్) ఫండ్ 2.0 క్రింది గృహనిర్మాణములో నిలిచిపోయిన ప్రాజెక్టులను పూర్తిచేయుట, మరియు మరో లక్ష ఇల్లు పూర్తి చేయాలంటే లక్ష్యం పెట్టుకున్నారు.

ముగింపు:

ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్స్, 36 రకాల క్యాన్సర్ ఔషధాలు, తోలు చెప్పులు, బూట్లు, బెల్టులు, లిథియం అయాన్ బ్యాటరీలు మరియు ఎలక్ట్రానిక్ బొమ్మల ధరలు తగ్గుతాయి. స్మార్ట్ మీటర్లు, సోలార్ సెల్స్ , పడవలు, కొన్నిరకాల పాదరక్షలు, పి వి సి ఫ్లెక్సీ బ్యానర్లు మరియు ఫ్లెక్సీ షీట్లు ధరలు పెరగవచ్చును.

# వార్తా విశేషాలు



## మహా కుంభమేళా లో ప్రధానమంత్రి నరేంద్ర

ఉత్తరప్రదేశ్ లో జరుగుతు-న్న మహా కుంభమేళా లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానం ఆచరించా-రు. అనంతరం గంగానదికి హారతి ఇచ్చి, పూజలు నిర్వ-హించారు. ఉదయం ప్రయా-గ్‌రాజ్ చేరుకున్న ప్రధానమంత్రి అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణిస్తూ స్నానాలు ఆచ-రించడానికి వచ్చిన భక్తులకు అభివాదం చేశారు. ప్రధాన-మంత్రి వెంట ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆది-





త్యనాథ్ ఉన్నారు. జనవరి 13 వ తేదీణ ప్రారంభమైన మహా కుంభమేళాకు మన దేశంతో పాటు విదేశాల నుంచి భారీసంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. ఫిబ్రవరి 26 వరకు ఈ వేడుక జరగనుంది. ఇప్పటివరకు 38 కోట్లమంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది

## రేపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మహాకుంభ మేళ పర్యటన



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళాను సందర్శించనున్నారు. గంగా, యమునా, సరస్వతి నదుల సంగమ స్థలమైన త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రయాగ్‌రాజ్‌లోని అక్షయవత్, బడే హనుమాన్ ఆలయాన్ని రాష్ట్రపతి సందర్శిస్తారు. డిజిటల్ మహాకుంభ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో ఆధునిక సాంకేతికత



ద్వారా మహాకుంభ ఏర్పాట్లను ఆమె పరిశీలిస్తారు
 రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ రోజు ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్ త్రివేణీ సంగమంలో పుణ్యస్నాన మాచరించారు. తొలుత పవిత్ర సంగమం వద్ద రాష్ట్రపతి పడవపై ప్రయాణించారు. పవిత్ర సంగమంలో పుణ్యస్నానమాచరించి ప్రత్యేక పూజలు చేశారు. సంగమ నదులకు హారతులు ఇచ్చారు. అనంతరం రాష్ట్రపతి హనుమాన్ మందిర్ ను సందర్శించి.. హనుమాన్ ను దర్శించుకున్నారు.

## జన్ జాతి సాంస్కృతిక సమాగం 2025

ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లోని కుంభ మేళాలో జన్ జాతి సాంస్కృతిక సమాగం 2025 గురువారం ప్రారంభమైంది. మొత్తం ఆరు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 15వేల మంది గిరిజనులు పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను తెలిపేలా పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. గిరిజన నాయకులు స్వాతంత్ర్య సమరయోధులు భగవాన్ బిర్సా ముండా 150వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్రప్రభుత్వం 2025వ సంవత్సరాన్ని జన్ జాతీయ గౌరవ్ వర్ష్ గా ప్రకటించిన నేపథ్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## ముఖ్యమంత్రి మోహన్ యాదవ్

మహా కుంభమేళాలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మధ్యప్రదేశ్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే పలు మార్గాల్లో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో రాబోయే రెండు రోజులపాటు ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లొద్దని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ యాత్రికులకు సూచించారు. ట్రాఫిక్ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ప్రయాగ్‌రాజ్‌కు భారీ సంఖ్యలో తరలిరావడం శుభపరిణామమే అయినప్పటికీ వారి సురక్షిత ప్రయాణం, భద్రతపై ఆందోళన చెందుతున్నామన్నారు. ఈ మార్గాల్లో ప్రయా-

ణించే వారికి నీరు, ఆహారంతో పాటు ఇతర అత్యవసర సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, స్వచ్ఛంద సంస్థలు కూడా దీనికి సహకరిస్తున్నాయని చెప్పారు.

## మహాకుంభమేళాకు ప్రత్యేక రైళ్లు

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు ప్రత్యేక రైళ్లు కొనసాగుతున్నట్టు రైల్వే శాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ మీదుగా 140 రైళ్లను నడుపుతున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా 3వేలకు పైగా ప్రత్యేక రైళ్లు, 10 వేల సాధారణ రైళ్లు మహాకుంభమేళాకు వెళ్లే భక్తుల సౌకర్యం కోసం నడుపుతున్నట్టు తెలిపారు. అయితే.. భక్తుల రద్దీ పెరిగిపోయిన నేపథ్యంలో ప్రయాగ్ రాజ్ లోని పలు రైల్వే స్టేషన్లను మూసివేశారంటూ.. జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు దాదాపు 12 లక్షల 50 వేల మంది ప్రయాణికులకు ఈ ప్రత్యేక రైళ్లు సేవలు అందించాయని పేర్కొన్నారు. వదంతులను ఎవరూ నమ్మవద్దని, ప్రత్యేక రైలు సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రయాగ్‌రాజ్ జంక్షన్‌తో పాటు ఏడు ఇతర రైల్వే స్టేషన్లు పూర్తిగా పనిచేస్తున్నాయని తెలిపారు

మహా కుంభమేళాకు రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు యాత్రను బుధవారం ఒంగోలులో రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. మొత్తం 45మంది పర్యాటకులతో కూడిన ఈ బస్సు నెల్లూరు నుంచి విజయవాడ,రాజమండ్రి,విశాఖపట్నం మీదుగా ప్రయాగ్ రాజ్, వారణాసి, గయ వంటి క్షేత్రాలను దర్శించుకొని తిరుగు ప్రయాణమవుతుంది. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొట్ట మొదటిసారి మహా కుంభమేళాకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన బస్సు యాత్రను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఆధ్యాత్మిక, పర్యాటక యాత్రలకు రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని నూకసాని బాలాజీ అన్నారు.

## మాఘ పూర్ణిమ

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళాలో ఈరోజు మాఘ పూర్ణిమ సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల వరకు కోటి 59 లక్షలకు పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నాన మాచరించారని అధికారులు వెల్లడించారు. మాఘ పూర్ణిమ సమయంలో గంగా, యమున ,సరస్వతి సంగమంలో స్నానం చేయడం శుభప్రదంగా భక్తులు భావిస్తుంటారు. కాగా ఇప్పటివరకు దాదాపు 47 కోట్ల 55 లక్షల మంది భక్తులు మహాకుంభ మేళాలో పవిత్ర స్నానం చేశారు

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న మహా కుంభమేళాలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానలు ఆచరిస్తున్నారు. ఈరోజు ఒక్కరోజే సాయంత్రం 6 గంటల వరకు 92 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారని, దీంతో ఇప్పటివరకు వచ్చినవారి సంఖ్య 50 కోట్లు దాటిందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక లేదా సామాజిక కార్యక్రమంలో ఈ స్థాయిలో జనం పాల్గొనలేదని తెలిపింది. జనవరి 13న మొదలైన ఈ ఆద్యాత్మిక వేడుక ఈనెల 26వ తేదీ వరకు కొనసాగనుంది. రాబోయే 12 రోజుల్లో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా సరికొత్త రికార్డును సొంతం చేసుకున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. శుక్రవారం సాయంత్రానికి 50 కోట్ల మందికి పైగా భక్తులు పవిత్ర స్నానాలు చేసినట్టు పేర్కొంది. అంతేకాదు.. శుక్రవారం ఒక్కరోజే 92 లక్షల మంది పుణ్య స్నానాలు చేసినట్టు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 26 వరకూ మహా కుంభమేళా కొనసాగనుండటంతో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్టు తెలిపింది. కాగా.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కుటుంబ సమేతంగా త్రివేణి సంగమంలో శుక్రవారం పవిత్ర స్నానాలు ఆచరించారు. 50 కోట్ల మందికి భక్తులు చేరడం, అందులో తాము కూడా ఉండటం చాలా సంతోషంగా ఉందని ఫడ్నవిస్ దంపతులు తెలిపారు. మరోవైపు.. మహా కుంభ మేళాలో పారిశుధ్య కార్మికులు గిన్నీస్ బుక్ రికార్డు సాధించారు. రేయింబవళ్లు భక్తులకు సేవలందిస్తూ 300 మంది పారిశుధ్య కార్మికులు ప్రపంచ రికార్డు సృష్టించారు.

## మహా కుంభ మేళా 2025కి మరింత తాకిడి

మరో పది రోజులలో మహా కుంభ మేళా 2025 ముగియనుంది. జనవరి 13న మహా కుంభమేళా ప్రారంభమైంది. ఈ నెల 26 వరకూ సాగనుంది ఈ నేపథ్యంలో లక్షలాదిమంది భక్తులు మహా కుంభ మేళాకు తరలి వస్తున్నారు. దాంతో ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో ఆధ్యాత్మిక పండగ వాతావరణం నెలకొంది. దేశం నలుమూలల నుంచీ వస్తున్న భక్తులతో ఈ నగరం కొత్త కాంతులు సంతరించుకుంది. కోట్లాదిమంది ప్రజానీకం గంగా-యమున-సరస్వతి త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలను ఆచరిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఇప్పటికే పుణ్యస్నానాలను ఆచరించిన వారి సంఖ్య 50 కోట్లకు పై దాటింది అని అధికార వర్గాలు తెలిపాయి. కాగా. రష్యా, క్రొయేషియా, బ్రిటన్, ఫ్రాన్స్‌కు చెందిన పలువురు విదేశీ భక్తులు త్రివేణి సంగమంలో స్నానాన్ని ఆచరించి భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల తమకు ఉన్న గౌరవాన్ని చాటుకుంటున్నారు. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం మహా కుంభమేళాకు విజయవంతంగా సాగేందుకు అన్ని రకాలైన ఏర్పాట్లను చేయడమే కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని అధికార వర్గాలు వెల్లడించాయి.

## మహాకుంభమేళాలో 54 కోట్ల 19 లక్షల మంది పవిత్ర స్నానాలు

ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్ రాజ్ జరుగుతున్న మహాకుంభమేళాలో భారీ సంఖ్యలో భక్తుల రాక కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం వరకు ఒక కోటి 23 లక్షలకు పైగా భక్తులు సంగమంలో పవిత్ర స్నానాలు చేయగా, ఇప్పటివరకు మొత్తం 54 కోట్ల 19 లక్షల మంది పవిత్ర స్నానాలు ఆచరించారని అధికారులు తెలిపారు. మహాకుంభమేళా ప్రాంతంలోని రైల్వే వారసత్వం, భవిష్యత్తు పురోగతిని తెలిపేలా ప్రదర్శనను భారతీయ రైల్వే ఏర్పాటు చేసింది. కాగా ఉప ముఖ్యమంత్రి కె పవన్‌కల్యాణ్ గ కుంభమేళాలో పుణ్యస్నానాలను ఆచరించనున్నారు.

## 55వ డైరెక్టర్ జనరల్ స్థాయి బోర్డర్ కో - ఆర్డినేషన్ సమావేశం

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సెస్ (BSF), బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ (BGB) మధ్య 55వ డైరెక్టర్ జనరల్ స్థాయి బోర్డర్

కో - ఆర్డినేషన్ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సమావేశం ఈ నెల 20వ తేదీతో ముగుస్తుంది. BSF ప్రతినిధి బృందానికి డైరెక్టర్ జనరల్ దల్జిత్ సింగ్ చౌదరి నాయకత్వం వహిస్తుండగా, BGB ప్రతినిధి బృందానికి డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ మొహమ్మద్ అష్రఫుజ్జమాన్ సిద్ధిఖీ నాయకత్వం వహిస్తున్నారు. ఈ సమావేశంలో, సరిహద్దు కాపలా దళాల మధ్య మెరుగైన సమన్వయం, సరిహద్దు సంబంధిత అంశాలను చర్చించనున్నారు

## సాగునీటి పారుదల మంత్రుల సమావేశం

రాజస్థాన్ లోని ఉదయపూర్ లో రాష్ట్రాల సాగునీటి పారుదల మంత్రుల సమావేశం మంగళవారం జరగనుంది. కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో వాటర్ విజన్ - 2047 పేరుతో ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు జరగనుంది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొననున్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో నీటి సరఫరా, నీటి నిల్వ నిర్వహణపై ప్రసంగించనున్నారు. అలాగే రాష్ట్రం తెచ్చిన వాటర్ పాలసీని మంత్రి వివరించనున్నారు

## సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలు ప్రధాన పాత్ర

సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.తిరుపతిలో అంతర్జాతీయ ఆలయ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో-2025 కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ లతో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. కాగా ఈ నెల 19 వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయాలపై పలు చర్చలు, కార్యశాలలు జరగనున్నాయి.

## సమాజానికి సేవ చేయాలి: ముఖ్యమంత్రి

పేదరికం, అసమానతలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ 28 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తలసీమియా బాధితుల సహాయం కోసం విజయవాడ ఇందిరాగాంధీ పురపాలక మైదానంలో శనివారం రాత్రి యుఫోరియా సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.. సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ.. సమాజానికి ఎంతోకొంత తిరిగి ఇవ్వాలని కోరారు. సంపాదనలో కొంతభాగం సేవా కార్యక్రమాలకు వెచ్చించి జీవితాలను సార్థకం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

## శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

తిరుపతి జిల్లాలోని ప్రముఖ వాయులింగక్షేత్రం శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం అధికారులు

ఏర్పాట్లు చేస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. శ్రీకాళహస్తీశ్వరున్ని ఈరోజు మంత్రి దర్శించుకున్నారు. అనంతరం బ్రహ్మోత్సవాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంమంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 21వతేదీ నుండి శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. మార్చి నెల రెండవ వారం వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నట్లు చెప్పారు. అధిక సంఖ్యలో భక్తులు బ్రహ్మోత్సవాలకు తరలిరానున్న నేపథ్యంలో భక్తులకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామన్నారు.




## శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది

శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని కేంద్ర గృహనిర్మాణం పట్టణ వ్యవహారాలు విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్  పేర్కొన్నారు. గ్రీన్ మెట్రో సిస్టమ్‌స్‌పై న్యూఢిల్లీలో  ఈ రోజు జరిగిన  5వ అంతర్జాతీయ సదస్సుకు అధ్యక్షత వహించిన కేంద్ర మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెరిగిపోతున్న భూతాపం, కర్బన ఉద్గారాలు వాయు కాలుష్యం వంటి సమస్యలను పరిష్కరించడానికి సౌరశక్తిని ఎక్కువగా ఉపయోగించాలని ఆయన  కోరారు.

## శబరిమల ఆలయ అభివృద్ధిలో చర్యలు

శబరిమల ఆలయ అభివృద్ధిలో భాగంగా అధికారులు నూతన విధానాలను రూపొందించారు. ఇందులో భాగంగా సన్నిధానం చుట్టూ ఉన్న ఫ్లైఓవర్‌ను తొలగించనున్నారు. దీంతో ఇకపై ఇరుముడితో వెళ్లే భక్తులు పవిత్రమైన 18 మెట్లు ఎక్కగానే స్వామి సన్నిధిలోకి అనుమ-



తిస్తారు. మార్చి 14న మీనమాస పూజల కోసం అయ్యప్ప ఆలయాన్ని తెరవనున్నారు. ఆ రోజు నుంచి నేరుగా బలికల్‌పుర మీదుగా ఎదురుగా ఉండే అయ్యప్ప సన్నిధికి చేరుకోవచ్చునని ఆలయ వర్గాలు తెలిపాయి. ఆలయంలో చేసిన కొత్త మార్పులతో 30 సెకన్ల నుంచి నిమిషం పాటు అయ్యప్పస్వామిని దర్శించుకునే అవకాశం భక్తులకు లభిస్తుందని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.

## వస్త్ర రంగంలో భారతదేశ ఎగుమతులు అధికం కావాలి

వస్త్ర రంగంలో భారతదేశ ఎగుమతులు 2030 నాటికి తొమ్మిది లక్షల కోట్ల రూపాయలకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెల్లడించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఈ రోజు జరిగిన భారత్ టెక్స్ 2025 సభలో ఆయన ప్రసంగిస్తూ, వస్త్రాలు, దుస్తులు ఎగుమతి చేసే దేశాలలో భారతదేశం ప్రస్తుతం ఆరవ స్థానంలో ఉందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వస్త్రాలతో భారత్ టెక్స్ 2025 దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు .

## రేపు తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సు

అంతర్జాతీయ దేవాలయాల సదస్సు ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి వేదికగా రేపటి నుంచి మూడురోజుల పాటు అంతర్జాతీయ దేవాలయాల సదస్సు నిర్వహించనున్నట్లు మహారాష్ట్ర శాసనమండలి సభ్యుడు ప్రభుత్వ విప్ ప్రసాద్ లాడ్ తెలిపారు. తిరుపతిలో ఈరోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడు ఈ సదస్సుని ప్రారంభిస్తారని చెప్పారు. ఈ సదస్సుకు 58దేశాలలోని 1581 ఆలయాలకు సంబంధించిన ప్రతినిధులు హాజరవుతున్నారని చెప్పారు. ఆలయ నిర్వహణకు సంబంధించిన వినూత్న విధానాలు, ఉత్తమ పద్ధతులను అన్వేషించడం, స్థిరమైన పర్యావరణ వ్యవస్థతో పాటుగా , డిజిటలైజేషన్, ఆధారిత ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం వంటి అంశాల మీద మూడురోజుల సదస్సులో చర్చించనున్నట్లుగా ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై ఈ నెల 22 వ తేదీ వరకు సమావేశాలు

భారతీయ జనతా పార్టీకి చెందిన రాష్ట్ర విభాగం కేంద్ర బడ్జెట్ పై మంగళవారం నుండి ఈ నెల 22 వ తేదీ వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఈ వార్షిక బడ్జెట్ లో ప్రజల ప్రయోజనార్థం తీసుకు వచ్చిన కొత్త పథకాలు, పలు కీలక అంశాలపై ప్రజలకు తెలియజేసేందుకు కేంద్ర మంత్రులు పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రసంగించనున్నారు. ఇందులో భాగంగా గుంటూరులో మంగళవారం నిర్వహించే సమావేశంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కే . రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. కాగా బుధవారం తిరుపతిలో జరిగే సమావేశానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ హాజరవుతుండగా , ఈ నెల 21వ తేదీన విజయవాడలో జరిగే సమావేశానికి కేంద్ర పెట్రోలియం , సహజవాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ , 22న విశాఖపట్నంలో జరిగే సమావేశానికి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ హాజరు కానున్నారని రాష్ట్ర బీజేపీ వర్గాలు వెల్లడించాయి.

## యాదాద్రి-రథయాత్ర

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని చేపట్టనున్న స్వామి వారి అఖండజ్యోతి రథయాత్ర ఈ నెల 26న హైదరాబాద్ లోని బర్కత్ పురాలోని యాదాద్రి భవనం నుంచి ప్రారంభమవుతుందని రథయాత్ర ఆహ్వాన కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని చేపట్టనున్న స్వామి వారి అఖండజ్యోతి రథయాత్ర ఈ నెల 26న హైదరాబాద్ లోని బర్కత్ పురాలోని యాదాద్రి భవనం నుంచి ప్రారంభమవుతుందని రథయాత్ర ఆహ్వాన కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉప్పల్, ఘట్కేసర్, బీబీనగర్, భువనగిరి మీదగా రథ యాత్ర సాగుతుందని, మార్చి1వ తేదీన యాదగిరి-గుట్టకు చేరుకుంటుందన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వం హిందూ సమాజం విధానం

భిన్నత్వంలో ఏకత్వం అన్న సత్యాన్ని హిందూ సమాజం విశ్వసిస్తుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (RSS) అధిపతి మోహన్ భగవత్ అన్నారు. పశ్చిమబెంగాల్‌లోని బర్ధమాన్‌లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో కీ జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, దేశంలో హిందూ సమాజం బాధ్యతాయుతమైన పాత్ర పోషి-స్తోందని చెప్పారు. అందరినీ కలుపుకునే సహజ స్వభావం భారత దేశానికి ఉందని అన్నారు. ప్రపంచం-లోని భిన్నత్వాన్ని ఆమోదిస్తూ హిందువులు జీవనం సాగిస్తుంటారని గుర్తు చేశారు. భిన్నత్వమే ఐక్యతగా హిందువులు గ్రహించారని మోహన్ భగవత్ గుర్తు చేశారు. కాగా, పది రోజుల పర్యటన కోసం మోహన్ భగవత్ పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి వచ్చారు. ఈ సందర్భంగా వివిధ నగరాలలో సంఘ్ ఏర్పాటు చేస్తున్న మేథోమథన సదస్సులలో ఆయన పాల్గొంటున్నారు.

## భారతదేశానికి ప్రపంచంలోని దక్షిణ ప్రాంత దేశాల పట్ల పూర్తి విశ్వాసం

భారతదేశానికి ప్రపంచంలోని దక్షిణ ప్రాంత దేశాల పట్ల పూర్తి విశ్వాసం ఉందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఒమన్‌లోని మస్కట్‌లో ఈరోజు జరిగిన 8వ హిందూ మహాసముద్ర సదస్సు-లో ఆయన కీలకోపన్యాసం చేశారు. ప్రపంచ వ్యవహారాల్లో తీవ్ర గందరగోళం నెలకొన్న తరుణంలో ఈ సమావేశం జరుగుతోందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులు కొత్త ఆలోచనలు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల మీద ప్రభావం చూపిస్తాయని అన్నారు. దానిని హిందూ మహాసముద్ర ప్రాంతం కూడా మినహాయింపు కాదని పేర్కొన్నారు. కాగా, హిందూ మహా సముద్ర ప్రాంతాల సమావేశం చాలా మంది భాగస్వాములను ఒకచోట ఏ విధంగా చర్చిందన్నది ముఖ్య-మని విదేశాంగ మంత్రి అన్నారు

## భారతదేశం ఖతార్ మధ్య కీలక ఒప్పందాలు

భారత్ ఖతార్ దేశాల మధ్య న్యూఢిల్లీలో ఈ రోజు రెండు అవగాహన ఒప్పందాల పైన సంతకం చేశాయి. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాలను పెంపొందించడం, రెట్టింపు పన్నులను నివారిం-చడం ఆదాయంపై పన్నుల భౌతిక ఎగవేతను నిరోధించడం వంటి వాటికి సంబంధించి ఒప్పందాలు

కుదిరాయని అధికార వర్గాలు తెలిపాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీ సమక్షంలో అవగాహన ఒప్పందాలు కుదిరాయి. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్యం పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇతర సీనియర్ అధికారులు భారతదేశం వైపు నుండి హాజరయ్యారు. ఖతార్ మంత్రులు సీనియర్ అధికారులతో సహా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, ఈ రోజు ఉదయం రాష్ట్రపతి భవన్ లో ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీ కి ఘన స్వాగతం లభించింది.



## బిహార్ లో భూకంపం

తెల్లవారుజామున ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు చోటుచేసుకున్న అనంతరం కొన్ని గంటల వ్యవధిలో బిహార్ రాష్ట్రంలో మరోసారి భూకంపం సంభవించింది. ఉదయం 8 గంటల 2 నిమిషాల ప్రాంతంలో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.0గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. సివాన్‌లో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రకంపనలకు సంబంధించి ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరుగలేదు.

## ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనకు తొమ్మిదేళ్ళు

**Synopsis :** ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY) ఈ రోజుతో తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించాలనే లక్ష్యంతో 2016లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు. వినూత్న వ్యవసాయ పద్ధతులను అనుసరించడాన్ని ప్రోత్సహిస్తూ రైతుల ఆదాయాలను స్థిరీకరించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషించింది. పథకం విజయాన్ని గుర్తించిన తర్వాత కేంద్ర మంత్రివర్గం 2025-26 వరకు 69 వేల 515 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌తో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను పునర్వ్యవస్థీకరించింది. అదే విధంగా వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది

## పెట్టుబడిదారులకు మెరుగైన ప్రతిఫలాలు- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

భారత్‌లో పెట్టుబడులు పెట్టిన వారికి మెరుగైన ప్రతిఫలాలు లభిస్తాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఈరోజు ముంబైలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం మ్యూ-చువల్ క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని కేంద్రమంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా-డుతూ..... గత మూడు బడ్జెట్లలో MSMEలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఇందులో భాగంగా పూచీకత్తు లేకుండా యంత్రాలు లేదా పరికరాల కొనుగోలు కోసం 100 కోట్ల రూపాయల వరకు రుణాలను పొందేందుకు అవకాశం ఉందని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

## పీఎం సూర్య ఘర్ రుణాల మంజూరు

విజయవాడ (ఆంధ్రప్రదేశ్): పీఎం సూర్య ఘర్ రుణాల మంజూరును వేగవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. ఈ విషయంలో వెండర్లు, బ్యాంకర్ల మధ్య సమన్వ-యం అవసరమని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 72 వేల రిజిస్ట్రేషన్లు నమోదైన నేపథ్యంలో ఇన్‌స్టా-లేషన్లను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విజయవాడలోని కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులు, వెండర్లు, బ్యాంకర్లతో కలెక్టర్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాల్లో ఆదర్శ సౌర గ్రామాలుగా ఎంపిక చేసిన బూదవాడ, షేర్ మహ్మద్‌పేట, పరిటాల, వెల్వడం, కంభంపాడులలో సౌర ఫలకాల ఏర్పాటుపై దృష్టి పెట్టి, నూరు శాతం లక్ష్యాన్ని చేరు-కోవాలని సూచించారు.

## పార్లమెంటు సందర్శించిన రిషి సునక్

యునైటెడ్ కింగ్‌డమ్ మాజీ ప్రధాన మంత్రి రిషి సునక్ తన సతీమణి అక్షతా మూర్తితో కలిసి ఢిల్లీలోని పార్లమెంట్ భవనాన్ని ఈ రోజు సందర్శించారు ఆయన వెంట రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి కూడా ఉన్నారు. లోక్‌సభ సెక్రటరీ జనరల్ శ్ ఉత్పల్ కుమార్ సింగ్ సునక్ కుటుంబానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సెక్రటరీ జనరల్ శ్ పిసి మోడీ కూడా పాల్గొన్నారు.

## పరీక్ష ప్రశ్నపత్రాలు లీక్ ప్రచారం పూర్తిగా అసత్యం - సీబీఎస్ఈ




సీబీఎస్ఈ బోర్డు పరీక్ష ప్రశ్నపత్రాలు లీక్ అవుతున్నాయని జరుగుతు-న్న ప్రచారం పూర్తిగా అసత్యమ-ని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) వెల్లడిం-

చింది. సామాజిక మధ్యమంలో ప్రచారమవుతున్న ఈ వదంతులు తమ దృష్టికి వచ్చాయని తెలిపింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన సృష్టించలానే ఉద్దేశంతో కొందరు వీటిని వ్యాప్తి చేస్తున్నారని, ఇటువంటి వాటిని నమ్మవద్దని పేర్కొంది. ఇప్పటికే దీనిపై దర్యాప్తు సంస్థలు విచారణ చేపడుతున్నాయని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. పరీక్షలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు బోర్డు అన్ని ఏర్పాట్లు చేసిందని వెల్లడించింది. కాగా ఈ నెల 15న సీబీఎస్ఈ బోర్డు 10, 12వ తరగతి పరీక్షలు ప్రారంభం.. కాగా ఏప్రిల్ 4వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

## నుమాయిష్

హైదరాబాద్ నాంపల్లిలో గత నెల 3వ తేదీ నుంచి జరుగుతున్న అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శన-శాల -నుమాయిష్ ఈ రోజుతో ముగుస్తుంది.

హైదరాబాద్ నాంపల్లిలో గత నెల 3వ తేదీ నుంచి జరుగుతున్న అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శ-నశాల -నుమాయిష్ ఈ రోజుతో ముగుస్తుంది. ఈ నెల 15వ తేదీతోనే ఎగ్జిబిషన్ ముగియాల్సి ఉండగా, ఇటీవల అధికారులు మరో రెండు రోజులు పొడిగించారు. ఆఖరి రోజు కావడంతో నేడు సందర్శకుల రద్దీ పెరిగే అవకాశం ఉంది.

## దేశవ్యాప్తంగా 60 రైల్వే స్టేషన్లలలో ప్రత్యేక హోల్డింగ్ జోన్స్

దేశవ్యాప్తంగా ముఖ్యమైన 60 రైల్వే స్టేషన్లలలో నెలకొన్న రద్దీని నియంత్రించేందుకు రైల్వే శాఖ ప్రత్యేక హోల్డింగ్ జోన్‌స్‌ను ఏర్పాటు చేయనుంది. కీలక సమయాల్లో స్టేషన్లలో ప్రయాణీకుల రద్దీని నియంత్రిం-చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. రద్దీ, పర్యవేక్షణ, నియంత్రణ, విపత్తు నిర్వహణ కోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైల్వేశాఖ ఉపయోగించనుంది. దీనిపై అవ-గాహన కల్పించేందుకు స్థానిక అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. మరోవైపు ప్రయాణీకుల కదలికను సజావుగా నిర్ధారించడానికి, ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో వారం పాటు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ప్లాట్‌ఫామ్ టిక్కెట్లు జారీ ని-లిపివేసినట్టు స్పష్టం చేసింది.



## తొక్కిసలాట ఘటనపైన రైల్వే-శాఖ వివరణ

ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో శనివారం తొక్కిసలాట జరిగి 18 మంది ప్రయాణికులు మరణానికి దారితీసిన దుర్ఘటన మీద రైల్వే శాఖ వివరణ

ఇచ్చింది. ఏ ఒక్క రైలును రద్దు చేయలేదని ప్లాట్‌ఫాం మా- రుస్తున్నట్టు ఎలాంటి ప్రకటన కూడా చేయలేదని నార్తరన్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ్ తెలిపారు. రద్దీకి అనుగుణం- గా సాయంత్రం సమయంలో 5 నుంచి 6 ప్రత్యేక రైళ్లు కూడా వేశామని ఉపాధ్యాయ్ వివరిం- చారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌కు



పెద్దఎత్తున ప్రయాణికులు తరిలివస్తుండటంతో ఢిల్లీ నుంచి ప్రయాగరాజ్‌కు 350 నుంచి 400 రైళ్లు నడుపుతున్నామని చెప్పారు. కాగా, మరోవైపు, తొక్కిసలాట ఘటనపై అత్యున్నత స్థాయి దర్యాప్తునకు రైల్వే శాఖ ద్విసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో కమిటీ ప్రతినిధులు రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌లను, ఇతర డాక్యుమెంట్లను పరిశీలించారు. దీని మీద త్వరలోనే నివేదికను సమర్పించన్నారని అధికార వర్గాలు తెలిపాయి.

### తొక్కిసలాట ఘటన బాధాకరం

ఢిల్లీ రైల్వే స్టేషన్ లో జరిగిన తొక్కిసలాట ఘటన దిగ్భ్రాంతికరమని రైల్వే స్టాండ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ అన్నారు. ఈ ఘటనలో మహాకుంభమేళా యాత్రికులకు ప్రాణనష్టం జరగడం బాధాకరమని చెప్పారు. మృతుల కుటుంబాలకు ఆయన సానుభూతిని తెలియజేశారు. గాయ- పడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

### తిరుమలలో ప్రముఖుల పర్యటన

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఈరోజు మధ్యాహ్నం దర్శిం- చుకున్నారు. ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు కార్యనిర్వహణాధికారి వెంకయ్యచౌ- దరి ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వదించి శ్రీవారి ఆయనకు తీర్థప్రసాదాలను అందజేశారు. మరోవైపు గోవా ముఖ్య- మంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ ఈరోజు తిరుమలకు విచ్చే సి శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నా- రు.

### తిరుమల భక్తుల కోసం టీటీడీ మరిన్ని ఏర్పాట్లు

వేసవిలో తిరుమలకు వచ్చే భక్తులు ఎండకు ఇబ్బంది పడకుండా తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ చర్యలు తీసుకుంటోంది. మాడ వీధులలో శాశ్వత ప్రాతిపదికన షెడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన-

ట్లుగా అధికార వర్గాలు తెలిపాయి. అవసరమైనప్పుడు ఉపయోగించుకుని, అవసరం లేని సమయంలో వాటికవే ముడుచుకునేలా శాశ్వతషెడ్లను ఏర్పాటు చేయనున్నట్లుగా పేర్కొన్నాయి. అందులో భాగంగానే ఆలయ మాడవీధులలో శాశ్వత షెడ్ల ఏర్పాటు కోసం సాంకేతిక సర్వేను అధికారులు చేపట్టారు. ఇవి పూర్తి అయితే వేసవి కాలంతో పాటుగా బ్రహ్మోత్సవాల వంటి వేడుకల సమయంలోనూ భక్తులకు ఉప-యోగకరంగా, సౌకర్యవంతంగా, ఉంటాయని టీటీడీ అధికారులు పేర్కొంటున్నారు

## ఢిల్లీలోని ఎన్.సి.ఆర్. ప్రాంతంలో తెల్లవారుజామున భూకంపం

ఢిల్లీలోని ఎన్.సి.ఆర్. ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున భూ కంపం సంభవించింది. 5 గంటల 36 నిముషాల ప్రాంతంలో అయిదు కిలోమీటర్ల లోతులో భూ ప్రకంపనలు సంభవించాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. ఢిల్లీ, నోయిడా..., ఇందిరాపురం..., ఇతర ఎన్.సి.ఆర్. ప్రాంతాలను తాకిన ఈ భూకంపం 28.59 ఉత్తర అక్షాంశం 77.16 తూర్పు రేఖాంశంలో ఉందని ఆ సంస్థ వివరించింది. భయాందోళనలకు గురైన ఆ ప్రాంత ప్రజలు ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. ఆస్తి , ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది.

## డీ రెగ్యులేషన్ కమిషన్ నియమిస్తాం: ప్రధానమంత్రి

వివిధ రంగాల్లో ప్రభుత్వ జోక్యాన్ని మరింత తగ్గించడానికి వీలుగా డీ రెగ్యులేషన్ కమిషన్‌ను నియమిస్తా-మని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. ఢిల్లీలో శనివారం జరిగిన ప్రపంచ వాణిజ్య సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాలంచెల్లిన అనేక నిబంధనలను ఇప్పటికే తొలగించామని, ఇప్పుడు జన్ విశ్వాస్ 2.0 ద్వారా సులభతర వాణిజ్య నిర్వహణను ప్రోత్సహించేలా మరిన్ని చర్యలు చేపడుతున్నామ-ని నరేంద్ర మోదీ చెప్పారు. నాలుగోతరం పారిశ్రామిక విప్లవంలో మనదేశం చురుకైన పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

## జాతీయ విద్యా విధానం

జాతీయ విద్యా విధానాన్ని రెండు నూతన పద్ధతుల్లో అమలు చేస్తున్నామని, ఇవి ఉద్యోగార్థులతో పాటు, ఉద్యోగ సృష్టికర్తలను కూడా తీర్చిదిద్దుతాయని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. న్యూఢి-ల్లీలోని ఢిల్లీ విశ్వవిద్యాలయం హిందూ కళాశాల 126వ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమంలో కేంద్రమం-త్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలోని యువతకు ఉద్యోగ భద్రత, మంచి జీవన విధానం, ఆర్థిక సాధికారత ఎంతో అవసరమన్నారు. దేశవ్యాప్తంగా పరిశోధనలను ప్రోత్సహించేం-దుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. భారతీయ పరిశ్రమలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణం అం-దుబాటులో ఉందని, ఈ నిధులను పరిశోధన, ఆవిష్కరణలకు ఉపయోగించాలని కేంద్రమంత్రి సూచిం-చారు.

## జమ్మూ కాశ్మీర్‌లో కొత్త క్రిమినల్ చట్టాల అమలు

జమ్మూ కాశ్మీర్‌లో కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో

సమీక్షా సమావేశం నిర్వహించారు. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. జమ్మూ కాశ్మీర్‌లో పోలీసులు, జైళ్లు, ప్రాసిక్యూషన్ ఫోరెన్సిక్‌లకు సంబంధించిన వివిధ కొత్త నిబంధనల అమలు మరియు ప్రస్తుత స్థితిని సమీక్షించారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ, ఈ కొత్త చట్టాలపై జమ్మూ కాశ్మీర్ ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని పేర్కొన్నారు.

## చేనేత రంగంలో 2 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్ చేనేత రంగంలో 2 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు 5 సంస్థలు ముందుకొచ్చాయని చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న భారత్ టెక్స్-2025లో మంత్రి సోమవారం పాల్గొని, పలువురు దేశ, విదేశీ పెట్టుబడిదారులతో సమావేశమై, రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను, టెక్స్‌టైల్ విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, త్వరలోనే ఆయా సంస్థలతో ఒప్పందాలు చేసుకోనున్నామని చెప్పారు. ఈ సంస్థల ఏర్పాటుతో 15 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. భారత్ టెక్స్-2025 స్ఫూర్తితో త్వరలో రాష్ట్రంలోనూ పెట్టుబడిదారులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి చికిత్స కోసం వ్యాక్సిన్

మహిళలలో క్యాన్సర్ వ్యాధి చికిత్స కోసం ఐదు నుంచి ఆరు నెలల వ్యవధిలో వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ వెల్లడించారు. 9 నుంచి 16 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు దీనికి అర్హులు అవుతారని ఢిల్లీలో ఈ రోజు ఆయన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. టీకాపై పరిశోధన దాదాపు పూర్తి అయిందని ప్రస్తుతం పరీక్షలు కొనసాగుతున్నాయని అన్నారు. దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిందని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుందన్నారు. కాగా, 30 ఏళ్లు పైబడిన మహిళలకు ఆసుపత్రులలో పరీక్షలు నిర్వహిస్తామని వ్యాధిని ముందస్తుగా గుర్తించడానికి "డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు " ఏర్పాటు చేస్తామని కేంద్ర సహాయ మంత్రి వెల్లడించారు. క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే మందులపై కస్టమ్స్ సుంకాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని ఆయన వెల్లడించారు.

## చంద్రశేఖర్ రావు జన్మదినం

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో చంద్రశేఖర్ రావు జీవిత, రాజకీయ ప్రస్థానంతో కూడిన ప్రత్యేక డాక్యుమెంటరీ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో

పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు, పలువులు ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

## కులగణన వివరాల నమోదు

కులగణన వివరాల నమోదుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని, మొదటి సర్వేలో పాల్గొనని వారు, సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ జనాభా లెక్కల్లో ఇప్పుడు భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడంతోపాటు 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్ధత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కులగణనలో పాల్గొనని వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చని, దీని కోసం టోల్ ఫ్రీ నంబర్ 040-211 11111ను ఏర్పాటు చేశామన్నారు. తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఈ నంబర్ కు ఫోన్ చేసి చెబితే ఎన్యుమరేటర్లు వారి నివాసాలకు వెళ్లి వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. గత డిసెంబర్ లో జరిగన కులగణన సర్వేలో 3 లక్షల 56 వేల 323 కుటుంబాలు పాల్గొనలేదని తెలిపారు.

## ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో 2025

దేశాభివృద్ధిలో ఆధ్యాత్మిక పర్యాటకం కీలక పాత్ర పోషిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తిరుపతిలో ప్రారంభమైన "ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో 2025" కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తో కలసి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాదని.. అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరులని అన్నారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాల పాత్ర కీలకమని... వీటిని ఆధునిక, సాంకేతికత వినియోగంతో మరింత ముందుకు కెళ్లాలని అన్నారు.

## అలనాటి నటి కృష్ణవేణి కన్నుమూత

హైదరాబాద్ ( తెలంగాణ ) అలనాటి నటి, నిర్మాత కృష్ణవేణి ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆమె వయస్సు 102 సంవత్సరాలు. ఎన్టీరామారావు, ఘంటసాల వెంకటేశ్వరరావు, గాయని పి.లీల వంటి ఎంతోమంది ప్రముఖులను 'మనదేశం' సినిమాతో ఆమె తెలుగు తెరకు పరిచయం



చేశారు. ఆ సినిమాకు ఓ వైపు నిర్మాతగా వ్యవహరిస్తూనే ఎన్టీఆర్‌కు జోడీగా కృష్ణవేణి నటించారు. ఆమె మృతి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహా పలువురు సినీ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. సినీ పరిశ్రమకు ఆమె అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు

## అభివృద్ధి అంశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి

అభివృద్ధి అంశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలని కేంద్ర రైల్వే, జలశక్తి శాఖ సహాయ మంత్రి వి.సోమన్న అన్నారు. 2025-26 కేంద్ర బడ్జెట్‌పై కేరళలోని తిరువనంతపురంలో ఈ రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలోని మధ్యతరగతి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్‌ను రూపొందించామని తెలిపారు. ప్రతి ఒక్కరి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ బడ్జెట్ ని తీర్చిదిద్దామని అన్నారు. గత 10 ఏళ్లలో దేశవ్యాప్తంగా రైల్వే రంగంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం

దేశంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. దీనివల్ల ప్రజల జీవితాలలో మంచి మార్పు వచ్చిందని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని రైసెన్‌లో నేషనల్ జియోస్పేషియల్ నాలెడ్జ్-బేస్డ్ ల్యాండ్ సర్వే-నక్ష పైలట్ ప్రోగ్రామ్‌ను ఈ రోజు ప్రారంభించిన సందర్భంగా జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నక్ష కార్యక్రమం ఆస్తుల రికార్డుల సవరణకు ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అనంతరం వాటర్‌షెడ్ యాత్రను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కూడా పాల్గొన్నారు.

## అఖిల భారత సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్

కాకినాడ(ఆంధ్రప్రదేశ్): అఖిల భారత సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ కాకినాడలో శనివారం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా క్రీడా మైదానంలో ఈ క్రీడలను ప్రారంభించారు. ఈ నెల 28వతేదీ వరకు జరిగే ఈ హాకీ టోర్నమెంట్‌లో 18 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 44 జట్లు పాల్గొంటున్నాయి. తొలిరోజు మ్యాచ్-1లో హిమాచల్ సెక్టార్ టీమ్, హరియాణా సెక్టార్ టీమ్‌లు తలపడగా 14-0 స్కోర్‌తో హరియాణా టీమ్ గెలుపొందింది. మ్యాచ్-2లో కర్ణాటక సెక్టార్ టీమ్, పుదిచ్చేరి సెక్టార్ టీమ్‌లు తలపడగా 10-1 స్కోరుతో పుదిచ్చేరి టీమ్ గెలుపొందింది. కార్యక్రమంలో అర్జున అవార్డు గ్రహీతలు మహ్మద్ రియాజ్, ముకేష్ కుమార్‌ను.. జిమ్నాస్టిక్స్ బంగారు పతకం విజేత ఎస్‌ఏ యాసన్‌ను సత్కరించారు.

## అంతర్జాతీయ దేవాలయాల సదస్సు నిర్వాహకులకు ప్రధానమంత్రి లేఖ

తిరుపతిలో జరిగే అంతర్జాతీయ దేవాలయాల సదస్సు నిర్వాహకుల ప్రయత్నాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభినందించారు. ఈ సదస్సుపై తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ... అంత్యోదయ ప్రతిష్ఠాన్ సంస్థకు ప్రధానమంత్రి ఒక లేఖను పంపించారు. జైన్, సిక్కు, బౌద్ధ మతాలకు సంబంధించిన ఆలయాల నిర్వహణ, అభివృద్ధి కోసం పరస్పర భాగస్వామ్యంతో చేస్తున్న ప్రయత్నం సత్ఫలితాన్ని ఇవ్వాలని కోరుకుం-

టున్నట్లు తెలిపారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల పరిపుష్టికి, స్వచ్ఛతకు ఇలాంటి సదస్సులు తోడ్పాటు అందిస్తాయని ఆ లేఖలో ప్రధానమంత్రి పేర్కొన్నారు.

## ఐపీ ఎల్ 2025 షెడ్యూల్ ప్రకటన

పీ ఎల్ 2025 షెడ్యూల్ ని ఈ రోజు ప్రకటించారు. మొత్తం 13 వేదికలలో ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. కేకేఆర్ - ఆర్సీబీ మధ్య ప్రారంభ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్కు కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. కాగా, ఈ ఎడిషన్లో మొత్తంఇదిలా ఉండగా, హై 65 రోజులకుగానూ 74 మ్యాచ్లు జరగనున్నాయి. మే 20న హైదరాబాద్ వేదికగా తొలి క్వాలిఫయర్ మ్యాచ్ జరగనుండగా, ఫైనల్ మ్యాచ్ మే 25న జరగనుంది.

**TATA INDIAN PREMIER LEAGUE 2025**

**OFFICIAL SCHEDULE FOR THE TOURNAMENT**

© IPLADDA.COM

| M. NO | DATE | DAY | TIME | MATCH TEAMS | VENUE |
|---|---|---|---|---|---|
| 1 | 22-MAR | SAT | 19:30 | KKR vs RCB | KOLKATA |
| 2 | 23-MAR | SUN | 15:30 | SRH vs RR | HYDERABAD |
| 3 | 23-MAR | SUN | 19:30 | CSK vs MI | CHENNAI |
| 4 | 24-MAR | MON | 19:30 | DC vs LSG | VISAKHAPATNAM |
| 5 | 25-MAR | TUE | 19:30 | GT vs PBKS | AHMEDABAD |
| 6 | 26-MAR | WED | 19:30 | RR vs KKR | GUWAHATI |
| 7 | 27-MAR | THU | 19:30 | SRH vs LSG | HYDERABAD |
| 8 | 28-MAR | FRI | 19:30 | CSK vs RCB | CHENNAI |
| 9 | 29-MAR | SAT | 19:30 | GT vs MI | AHMEDABAD |
| 10 | 30-MAR | SUN | 15:30 | DC vs SRH | VISAKHAPATNAM |
| 11 | 30-MAR | SUN | 19:30 | RR vs CSK | GUWAHATI |
| 12 | 31-MAR | MON | 19:30 | MI vs KKR | MUMBAI |
| 13 | 01-APR | TUE | 19:30 | LSG vs PBKS | LUCKNOW |
| 14 | 02-APR | WED | 19:30 | RCB vs GT | BENGALURU |
| 15 | 03-APR | THU | 19:30 | KKR vs SRH | KOLKATA |
| 16 | 04-APR | FRI | 19:30 | LSG vs MI | LUCKNOW |
| 17 | 05-APR | SAT | 15:30 | CSK vs DC | CHENNAI |
| 18 | 05-APR | SAT | 19:30 | PBKS vs RR | NEW CHANDIGARH |
| 19 | 06-APR | SUN | 15:30 | KKR vs LSG | KOLKATA |
| 20 | 06-APR | SUN | 19:30 | SRH vs GT | HYDERABAD |
| 21 | 07-APR | MON | 19:30 | MI vs RCB | MUMBAI |
| 22 | 08-APR | TUE | 19:30 | PBKS vs CSK | NEW CHANDIGARH |
| 23 | 09-APR | WED | 19:30 | GT vs RR | AHMEDABAD |
| 24 | 10-APR | THU | 19:30 | RCB vs DC | BENGALURU |
| 25 | 11-APR | FRI | 19:30 | CSK vs KKR | CHENNAI |
| 26 | 12-APR | SAT | 15:30 | LSG vs GT | LUCKNOW |
| 27 | 12-APR | SAT | 19:30 | SRH vs PBKS | HYDERABAD |
| 28 | 13-APR | SUN | 15:30 | RR vs RCB | JAIPUR |
| 29 | 13-APR | SUN | 19:30 | DC vs MI | DELHI |
| 30 | 14-APR | MON | 19:30 | LSG vs CSK | LUCKNOW |
| 31 | 15-APR | TUE | 19:30 | PBKS vs KKR | NEW CHANDIGARH |
| 32 | 16-APR | WED | 19:30 | DC vs RR | DELHI |
| 33 | 17-APR | THU | 19:30 | MI vs SRH | MUMBAI |
| 34 | 18-APR | FRI | 19:30 | RCB vs PBKS | BENGALURU |
| 35 | 19-APR | SAT | 15:30 | GT vs DC | AHMEDABAD |
| 36 | 19-APR | SAT | 19:30 | RR vs LSG | JAIPUR |
| 37 | 20-APR | SUN | 15:30 | PBKS vs RCB | NEW CHANDIGARH |
| 38 | 20-APR | SUN | 19:30 | MI vs CSK | MUMBAI |
| 39 | 21-APR | MON | 19:30 | KKR vs GT | KOLKATA |
| 40 | 22-APR | TUE | 19:30 | LSG vs DC | LUCKNOW |
| 41 | 23-APR | WED | 19:30 | SRH vs MI | HYDERABAD |
| 42 | 24-APR | THU | 19:30 | RCB vs RR | BENGALURU |
| 43 | 25-APR | FRI | 19:30 | CSK vs SRH | CHENNAI |
| 44 | 26-APR | SAT | 19:30 | KKR vs PBKS | KOLKATA |
| 45 | 27-APR | SUN | 15:30 | MI vs LSG | MUMBAI |
| 46 | 27-APR | SUN | 19:30 | DC vs RCB | DELHI |
| 47 | 28-APR | MON | 19:30 | RR vs GT | JAIPUR |
| 48 | 29-APR | TUE | 19:30 | DC vs KKR | DELHI |
| 49 | 30-APR | WED | 19:30 | CSK vs PBKS | CHENNAI |
| 50 | 01-MAY | THU | 19:30 | RR vs MI | JAIPUR |
| 51 | 02-MAY | FRI | 19:30 | GT vs SRH | AHMEDABAD |
| 52 | 03-MAY | SAT | 17:30 | RCB vs CSK | BENGALURU |
| 53 | 04-MAY | SUN | 15:30 | KKR vs RR | KOLKATA |
| 54 | 04-MAY | SUN | 19:30 | PBKS vs LSG | DHARAMSALA |
| 55 | 05-MAY | MON | 19:30 | SRH vs DC | HYDERABAD |
| 56 | 06-MAY | TUE | 19:30 | MI vs GT | MUMBAI |
| 57 | 07-MAY | WED | 19:30 | KKR vs CSK | KOLKATA |
| 58 | 08-MAY | THU | 19:30 | PBKS vs DC | DHARAMSALA |
| 59 | 09-MAY | FRI | 19:30 | LSG vs RCB | LUCKNOW |
| 60 | 10-MAY | SAT | 19:30 | SRH vs KKR | HYDERABAD |
| 61 | 11-MAY | SUN | 15:30 | PBKS vs MI | DHARAMSALA |
| 62 | 11-MAY | SUN | 19:30 | DC vs GT | DELHI |
| 63 | 12-MAY | MON | 19:30 | CSK vs RR | CHENNAI |
| 64 | 13-MAY | TUE | 19:30 | RCB vs SRH | BENGALURU |
| 65 | 14-MAY | WED | 19:30 | GT vs LSG | AHMEDABAD |
| 66 | 15-MAY | THU | 19:30 | MI vs DC | MUMBAI |
| 67 | 16-MAY | FRI | 19:30 | RR vs PBKS | JAIPUR |
| 68 | 17-MAY | SAT | 19:30 | RCB vs KKR | BENGALURU |
| 69 | 18-MAY | SUN | 15:30 | GT vs CSK | AHMEDABAD |
| 70 | 18-MAY | SUN | 19:30 | LSG vs SRH | LUCKNOW |
| Q1 | 20-MAY | TUE | 19:30 | QUALIFER 1 | HYDERABAD |
| EL | 21-MAY | WED | 19:30 | ELIMINATOR | HYDERABAD |
| Q2 | 23-MAY | FRI | 19:30 | QIALIFIER 2 | KOLKATA |
| FINAL | 25-MAY | SUN | 19:30 | GRAND FINALE | KOLKATA |




## అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( AI) సామర్థ్యాన్ని ఉపయోగించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ (Google) తో ఒప్పందం చేసుకుంది. ప్రధానంగా వ్యవసాయం, సుస్థిరాభివృద్ధి, పరిపాలన, రవాణా, విద్య తదితర కీలక రంగాల్లో ఏఐ ఆధారిత సేవలను విస్తృతం చేయనున్నారు. భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా డిజిటల్ నైపుణ్యాలతో శ్రామిక శక్తిని సన్నద్ధం చేసేందుకు వ్యూహాత్మక సహకారం గూగుల్ సంస్థ అందించనుంది.

హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలోని టీ-హబ్ (T-Hub)లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు, ఐటీ-పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు గూగుల్ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. వారి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, గూగుల్ ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం ప్రకారం గూగుల్ రైతులకు వ్యవసాయ సంబంధిత ఏఐ ఆధారిత పరిష్కారాలు అందించనుంది. రవాణా సదుపాయాలను మెరుగుపరిచే డేటా ఇంటిగ్రేషన్ సదుపాయాల కల్పనలోనూ భాగస్వామ్యం పంచుకుంటుంది. రైతులకు అవసరమైన ఇన్పుట్, రెడిట్, మార్కెటింగ్ సదుపాయాలన్నీ అనుసంధానం చేస్తూ తెలంగాణ ఓపెన్ అగ్రికల్చర్ నెట్‌వర్క్ ను ప్రారంభిస్తుంది.

గూగుల్ ఫర్ ఎడ్యుకేషన్ ద్వారా ఏఐ నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాలపై దృష్టి సారిస్తుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో డిజిటల్ అభ్యసన పద్ధతులను ప్రారంభిస్తుంది. గూగుల్ వర్క్ స్పేస్, క్రోమ్ సర్వీసెస్ ను అందిస్తుంది. గూగుల్ డేటా కామన్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఓపెన్ డేటా యాక్సెస్‌ను మెరుగుపరుస్తుంది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ "ఏఐ ఆధారిత రంగాల్లో గ్లోబల్ లీడర్ గా ఉండాలన్న తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు గూగుల్ సహకారం ఎంతగానే ఉపయోగపడుతుంది. అత్యాధునిక ఏఐ టెక్నాలజీ ద్వారా కీలక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా ఎంచుకున్నాం. మెరుగైన పాలన, ఆర్థిక పురోగతితో పాటు ప్రజా సేవలను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని అనుకున్నాం. ఈ లక్ష్య సాధనలో గూగుల్తో ఒప్పందం కీలకంగా నిలుస్తుంది" అని అన్నారు.

గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతి లోబానా గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ కీలక రంగాలలో సహకారం అందించటం సంతోషంగా ఉందన్నారు. దేశ డిజిటల్ భవిష్యత్తు పట్ల తమ సంస్థ నిబద్ధతను ఈ నిర్ణయం బలోపేతం చేస్తుందని అన్నారు.

ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ గచ్చీబౌలిలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన కొత్త క్యాంపస్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు. 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో నిర్మించిన ఈ భవనంలో 2,500 మంది ఉద్యోగులు పనిచేయడానికి వీలుంది.

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో కలిసి ముఖ్యమంత్రి గారు కొత్త భవనం ప్రారంభించగా, ఇదే సందర్భంగా మైక్రోసాఫ్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏఐ సిటీలో మైక్రోసాఫ్ట్ సరికొత్త ఏఐ సెంటర్ ను ఏర్పాటు చేస్తుంది. అలాగే, ఏఐ రంగంలో కొత్తగా రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది.

హైదరాబాద్ AI City లో ఏఐ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో శిక్షణను అందించేందుకు మూడు కొత్త కార్యక్రమాలను మైక్రోసాఫ్ట్ చేపడుతుంది.




అడ్వాంటేజ్ తెలంగాణ (ADVANTA(I)GE TELANGANA) కార్యక్రమం కింద రాష్ట్రంలోని 500 ప్రభుత్వ పాఠశాలల్లో AI కోర్సును పరిచయం చేసేందుకు మైక్రోసాఫ్ట్ AI ఫౌండేషన్స్ అకాడమీ ప్రారంభిస్తుంది. దీని ద్వారా దాదాపు 50 వేల మందికి విద్యార్థులకు శిక్షణనిస్తుంది.


AI - ఇండస్ట్రీ ప్రో పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. రాష్ట్రమంతటా 20,000 మంది పరిశ్రమల నిపుణులకు నైపుణ్యాలను మెరుగుపరిచే శిక్షణనిస్తుంది.

AI-CoE ని ఏర్పాటు చేసి AI-గవర్న ఇనిషియేటివ్ పేరుతో రాష్ట్రంలోని దాదాపు 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు AI, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన రంగాలలో శిక్షణ ఇస్తుంది.

అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ AI డేటా సెంటర్లలో తన పెట్టుబడులను రెట్టింపు చేస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. రాబోయే సంవత్సరాల్లో వీటికి అదనంగా రూ.

15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది.
భవిష్యత్తు అంతా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వైపు పయనిస్తున్న సందర్భంలో హైదరాబాద్ లో మైక్రో-సాఫ్ట్ కొత్త ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయడం అందరికీ గర్వకారణమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అన్నారు. ఈ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించడమే కాకుండా మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పారు.
మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల గారు గత జనవరిలో హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి గారు జరిపిన చర్చల ఫలితంగా తాజా ఎంఓయూ కుదిరింది. దీని ప్రకారం ప్రభుత్వ IT మరియు క్లౌడ్ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి, AI ద్వారా సేవలను విస్తృతం చేయడంలో మైక్రోసాఫ్ట్ పనిచేస్తుంది.
"మైక్రోసాఫ్ట్‌కు నాయకత్వానికి అభినందనలు. హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌కు మధ్య విడదీయలేని సుదీర్ఘ అనుబంధం ఉంది. హైదరాబాద్‌లో కొత్త ఫెసిలిటీని ప్రారంభించడం మనందరికీ గర్వకారణం. హైదరాబాద్‌తో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుంది.
హైదరాబాద్ నేడు ప్రపంచంలోనే టెక్నాలజీ పవర్ హౌస్‌గా, సరికొత్త ఆవిష్కరణలకు, ప్రపంచ ప్రతిభను ఆకర్షించే నగరంగా మారింది. మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉంటుంది. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ నాయకత్వానికి ధన్యవాదాలు. మైక్రోసాఫ్ట్ నిబద్ధత తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుంది" అని ముఖ్యమంత్రి గారు అన్నారు.
ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు గారితో పాటు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ గారు, పరిశ్ర-మల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ గారు, మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ కుమార్ గారు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలు, దళితులు, మైనారిటీ వర్గాల్లో దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమ-స్యలకు తెలంగాణ మంత్రివర్గం, శాసనసభ శాశ్వత పరిష్కారం చూపించడంలో ప్రాముఖ్యత కలిగిన ఫిబ్రవరి 4 వ తేదీని గుర్తు చేసుకోవడానికి ప్రతి ఏటా ఆరోజున "సామాజిక న్యాయ దినోత్సవం" గా జరుపు-కోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు నిర్ణయించారు.
సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024), షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక వర్గాల ఉప వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికలకు శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో ము-ఖ్యమంత్రి గారు కీలక ప్రకటన చేశారు.




తెలంగాణ చరిత్రలో ఫిబ్రవరి 4 వ తేదీకి అత్యంత ప్రాధా-న్యత ఉంది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టాలని 4 ఫిబ్రవరి 2024 రోజున మం-త్రివర్గంలో ఆమోదించుకున్న

తర్వాత, సర్వే నివేదికను ఫిబ్రవరి 4 వ తేదీన తిరిగి మంత్రివర్గం ఆమోదించుకోవడం, అలాగే ఇదే రోజున ఎస్సీ ఉపకులాల్లో కీలకమైన ఏ, బీ, సీ కేటగిరీలుగా వర్గీకరణ చేసుకున్న నేపథ్యంలో ఫిబ్రవరి 4 వ తేదీకి ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేసుకోవడానికి సామాజిక న్యాయ దినంగా నిర్వహించుకోవాలని చెప్పారు.

బడుగు బలహీన, దళిత, మైనారిటీ వర్గాలకు దశాబ్దాల కాలం అపరిష్కృతంగా ఉన్న సమస్యకు మంత్రిమండలితో పాటు శాసనసభ శాశ్వత పరిష్కారం చూపించిన శుభదినం అయినందున ఫిబ్రవరి 4 న సామాజిక న్యాయ దినంగా పాటిస్తూ అందరం అందులో పాల్గొనాలి.

ఈ రెండు అంశాలు కార్యాచరణలోకి రావడంలో మంత్రివర్గ సహచరులు, మంత్రివర్గ ఉపసంఘం, ఉన్నతాధికారులు ఎంతో శ్రమించి కట్టుదిట్టమైన ప్రణాళికతో వాటికి ఒక చట్టబద్ధత కల్పించే కార్యక్రమాన్ని తీసుకొచ్చినందుకు వారందరికీ అభినందనలు. సభలో ఈ అంశాలపై స్పీకర్ గారితో పాటు చర్చలో పాల్గొన్న మంత్రివర్గ సహచరులతో పాటు ప్రతిపక్ష, అధికార సభ్యులకు ధన్యవాదాలు. సభ్యులందరూ విజ్ఞతను ప్రదర్శించి ఈ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపించారు.

ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం జీవోలు ఇవ్వడమే కాకుండా దీనికి చట్టంగా రూపకల్పన చేయాలనుకుంటున్నాం. భవిష్యత్తులో ఎవరూ దీన్ని మళ్లీ ప్రశ్నించకుండా అమలు చేసే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే చట్టబద్ధత కల్పించాలి. తొందరలోనే జీవోల రూపంలో చట్టం రూపంలో తీసుకొచ్చి ఇది సంపూర్ణంగా అమలు చేసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని అనుకుంటున్నాం.

ఈ సమస్య పరిష్కారానికి జరిగిన పోరాటంలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. వారందరికీ నివాళులు అర్పిస్తున్నా. వారి త్యాగం వృథా పోదు. వారు ఏ లక్ష్యం కోసమైతే కొట్లాడారో అది నెరవేర్చే విధానాన్ని అమలు చేస్తున్నాం.

ఈ ప్రభుత్వం కచ్చితంగా ప్రజల అభిప్రాయాలకు తొలి ప్రాధాన్యత ఇస్తుంది. రాష్ట్రంలో అమలు చేయడమే కాకుండా దేశంలో జనాభా లెక్కలు సమయంలో అందులో కుల గణన అంశాన్ని చేర్చాలని కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తెస్తాం.

ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుంది. బలహీన వర్గాలకు సంబంధించిన కులగణన విషయంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో మాల మాదిగ ఉపకులాల వర్గీకరణ అమలు చేయడానికి అవసరమైన సహకారాన్ని అందిస్తాం.

వరుసగా రెండోసారి అండర్-19 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న టీమిండియా జట్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అభినందించారు. ఫైనల్ మ్యాచ్ లో అద్భుతమైన ఆటతో టీమిండియా అమ్మాయిల జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిష గారిని ప్రత్యేకంగా ప్రశంసించారు.

మలేషియా వేదికగా జరిగిన #U19WorldCup ఫైనల్ మ్యాచ్ లో సౌతాఫ్రికాపై విజయం సాధించి ఇండియా విశ్వ విజేతగా నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన త్రిష గారు ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచారు. దూకుడుగా ఆడి చివరి వరకు నిలబడి సత్తా చాటారు. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచారు.

#GongadiTrisha గారి లాంటి క్రీడాకారులు #TelanganaRising రాష్ట్రానికి గర్వ కారణమని ముఖ్యమంత్రి గారు అభిప్రాయపడ్డారు. మరింతగా రాణించి భవిష్యత్తులో టీమిండియా సీనియర్ జట్టులో చోటు దక్కించుకోవాలని ఆకాంక్షించారు. అద్భుతమైన క్రీడా నైపుణ్యమున్న యువతీ యువకులను రాష్ట్ర ప్రభు-

త్వం ప్రోత్సహిస్తుందని భరోసా ఇచ్చారు.

సామాజిక సేవలో పేరుపొందిన ప్రఖ్యాత స్వచ్ఛంద సంస్థ 'దేశ్‌పాండే ఫౌండేషన్' తెలంగాణలో సేవలను విస్తరించడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పారు.



దేశ్‌పాండే ఫౌండేషన్ సభ్యులు ముఖ్యమంత్రి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, సేవా కార్యక్రమాల విస్తృతి-పై చర్చించారు.

రాష్ట్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల నిర్వహణలో దేశ్‌పాండే ఫౌండేషన్ పాలుపంచుకుంటే సముచితంగా ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు సూచించారు. అలాగే, మహబూబ్ నగర్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను దత్తత తీసుకోవాలని కోరారు. సీఎం గారి సూచనలను దేశ్‌పాండే ఫౌండేషన్ వారు అంగీకరించారు.

ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి గారు, దేశ్‌పాండే ఫౌండేషన్ వ్యవస్థాపకులు గురురాజ్ దేశ్‌పాండే గారు, జయశ్రీ దేశ్‌పాండే గారు, దేశ్‌పాండే స్టార్టప్స్ రాజు రెడ్డి గారు, ప్రతినిధి జి.అనిల్ గారు పాల్గొన్నారు.

దేశ్‌పాండే ఫౌండేషన్ అమెరికాతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక పరిస్థితుల మార్పు కోసం పని చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఆంగ్లంలో శిక్షణ ఇవ్వడం, విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

తెలంగాణ వైద్యారోగ్య చరిత్రలో మరో కొత్త శకం ప్రారంభం కానుంది. వందేళ్లుగా తెలంగాణతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు సేవలందించిన ఉస్మానియా ఆసుపత్రికి నూతన భవనం నిర్మించాలని ప్రజా ప్రభుత్వం సంకల్పించగా, శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భూమి పూజ చేయనున్నారు.




ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి అఫ్జల్‌గంజ్‌లో ఉండగా.. కొత్త ఆసుపత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో మొత్తం 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి

కొత్త భవనాలు కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది.
రాబోయే వందేళ్ల అవసరాలకు తగినట్లు ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ఇటీవల నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా.. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు, ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒకే చోట అన్నిరకాల డయాగ్నసిస్ సేవలు, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్లకు రూపకల్పన చేశారు.
అండర్ గ్రౌండ్ రెండు ఫ్లోర్లలో పార్కింగ్, ఆసుపత్రి సమీపంలో ఫైర్ స్టేషన్, ఆసుపత్రి చుట్టూ విశాలమైన రహదారులు, ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడికైనా ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు తిరిగే మార్గాలు, దివ్యాంగులు ఆసుపత్రిలోకి రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంప్‌లు, ఆసుపత్రిలోని రోగులకు సహాయకులుగా వచ్చే వారు సేద తీరేందుకు డార్మెటరీలు, క్యాంటీన్, మరుగుదొడ్లు వంటి సమస్త సౌకర్యాలతో అత్యాధునికంగా నిర్మించనున్నారు

ఫిబ్రవరి 10 వ తేదీలోగా అత్యుత్తమ పర్యాటక విధానం సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాల్లోని అత్యుత్తమ పాలసీని అధ్యయనం చేసి తెలంగాణ పర్యాటక పాలసీని రూపొందించాలని చెప్పారు.



ముఖ్యమంత్రి గారు టూరిజం పాలసీపైన మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు.
దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించేలా పాలసీ ఉండాలి. ప్రధానంగా టెంపుల్, ఎకో టూరిజంపై దృష్టి సారించాలి. రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధికి ఆస్కారం ఉన్న, అవసరమైన ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలి. సింగపూర్ తరహా ఎకో టూరిజం విధానాలను పరిశీలించాలి.
సమ్మక్క-సారలమ్మ జాతర జరిగే సమయంలో భక్తులు, పర్యాటకులను ఆకర్షించేందుకు రెవెన్యూ, అటవీ, పర్యాటక శాఖలు సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. జాతరతో పాటు సమీప పర్యాటక ప్రాంతాలు, ఆలయాలను కలుపుతూ ఒక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలి.
ఆదిలాబాద్, వరంగల్, నాగార్జునసాగర్ లాంటి ప్రాంతాలలో ఎకో టూరిజంను మరింత అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలి. వచ్చే గోదావరి, కృష్ణా పుష్కరాలకు దేశవ్యాప్తంగా భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి.

హైదరాబాద్ నగరంలో హుస్సేన్‌సాగర్ పరిసరాల్లోని సంజీవయ్య పార్క్, ఎన్టీఆర్ గార్డెన్, ఇందిరా పార్క్‌లను కలుపుతూ టూరిజం సర్క్యూట్‌ను అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలి. పర్యాటక అభివృద్ధితో రాష్ట్రానికి మరింత గుర్తింపు, ఆదాయం వచ్చేలా ఈ పాలసీని రూపొందించాలి

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా విధానంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒక ఉన్నతస్థాయి అధ్యయన కమిటీని నియమించారు. ఈ కమిటీ వారం రోజుల్లోగా తమ అధ్యయనాన్ని పూర్తి చేసి సమగ్ర విధివిధానాలతో నివేదిక అందించాలని ఆదేశించారు.

రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు గారు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ గారు, ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శశాంక గారు, టీజీ ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ కుమార్ గార్లతో కమిటీని నియమించారు.

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా.. గనుల శాఖపై ముఖ్యమంత్రి గారు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు.

రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం ప్రారంభించనున్న నేపథ్యంలో లబ్ధిదారులకు సౌకర్యంగా ఇసుక విధానం ఉండాలన్నారు. రాష్ట్రంలో ఏటేటా నిర్మాణాలు పెరుగుతున్నా ఇసుక నుంచి ప్రభుత్వానికి ఆదాయం ఆశించినంత రావడం లేదని, అదే సమయంలో వినియోగదారులు ఎక్కువ ధరకే ఇసుక కొనుగోలు చేయాల్సి వస్తోందని అన్నారు.

వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక దక్కేలా చూడాలని.. అదే సమయంలో ప్రభుత్వానికి ఆదాయం పెరిగేలా చూడాలని సూచించారు. ఇసుక మాఫియాను అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

మేజర్, మైనర్ ఖనిజాల గనులకు వేసిన జరిమానాలు వసూళ్లు కాకపోవడంపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. మేజర్, మైనర్ ఖనిజ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని అధ్యయన కమిటీని సీఎం ఆదేశించారు.

తెలంగాణ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానం, నిర్దిష్టమైన ప్రణాళిక కలిగి ఉన్న కారణంగా ప్రపంచ అగ్రశ్రేణి కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకంతో పెట్టుబడులు పెట్టడం ద్వారా వ్యాపార విస్తరణతో పాటు ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడానికి ముందుకొచ్చిన సంస్థలకు ముఖ్యమంత్రి గారు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.

సింగపూర్‌తో పాటు ప్రపంచ ఆర్థిక సదస్సు దావోస్ వేదికగా పెట్టుబడులకు సంబంధించి కుదిరిన ఒప్పందాలపై ముఖ్యమంత్రి గారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి గారితో దావోస్ పర్యటనలో పాల్గొన్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు గారు, జూపల్లి కృష్ణారావు గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, ధనసరి సీతక్క గారు, పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి మాట్లాడారు.

ఓపెన్ యాక్సెస్ విధానంతో తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ఎనర్జీ పాలసీతో పెట్టుబడులను ఆకర్షించగలిగాం. డేటా సెంటర్లకు సంబంధించిన వాటిల్లోనే లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు



సంస్థలు ముందుకొచ్చాయి.

సాధారణంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే విధి విధానాలను బట్టి పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడులకు అవసరమైన అనుమతుల విషయంలో తీసుకొచ్చిన సరళీకృత విధానాల వల్ల పెట్టు-బడులతో ముందుకొచ్చారు. దాదాపు 1 లక్షా 80 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులను రాష్ట్ర ప్రభుత్వం ఆకర్షించింది.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 13 నెలల కాలంలో ఇప్పటివరకు సాధించిన విజయాల్లో ఈ పెట్టుబడుల సాధన విజయమే అత్యంత కీలకమైంది. కొందరు తెలంగాణ ప్రభుత్వం మీద, హైదరాబాద్ నగరంలో పెట్టు-బడుల మీద అపోహలు, అనుమానాలు సృష్టిస్తూ విషప్రచారం చేస్తున్నారు. తద్వారా పెట్టుబడులను అడ్డుకోవాలని, రాష్ట్ర ఆర్థిక మూలాలను దెబ్బతీయాలను కుట్రలు పన్నారు. ఆయా కంపెనీలు తెలంగాణ ప్రభుత్వం పట్ల సంపూర్ణమైన విశ్వాసం ప్రకటించడంతో వారి కుట్రలు విఫలమయ్యాయి.

పెట్టుబడులకు వేగంగా అనుమతులు మంజూరు చేయడంతో పాటు అవసరమైన చోట భూ కేటా-యింపులు గానీ, పరిపాలన అనుమతులు ఇవ్వడం ద్వారా గానీ ఆ సంస్థలను ప్రోత్సహిస్తాం. ఆ సంస్థల పెట్టుబడుల ద్వారా రాబోయే కాలంలో తెలంగాణ సమాజానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందివ్వాలన్న ఆలోచన ప్రభుత్వానిది.

తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. భవిష్యత్తులో అత్యధిక ఆదాయం కలిగిన రాష్ట్రంగా మారాలి. వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీకి తీసుకెళ్లాలని నిరంతరం కృషి చేస్తున్నాం. భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం.

దావోస్ పర్యటనే కాకుండా సింగపూర్ ప్రభుత్వంతో కూడా స్కిల్స్ డెవలప్‌మెంట్‌లో ఒప్పందం చేసుకు-న్నాం. అది భవిష్యత్తులో మన సాంకేతిక నైపుణ్యాన్ని వేగంగా పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. ఇవన్నీ కూడా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు.

అమెజాన్, సన్ పెట్రోకెమికల్స్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్ సీఎల్... ఇలా అనేక ప్రముఖ సంస్థలు ఒప్పందాలు చేసుకుంటే కొందరు లేకితనంతో అజ్ఞానంతో మాట్లాడుతున్నారు. ఆయా కంపెనీలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై ఎవరైనా వెరిఫై చేసుకోవచ్చు.

తెలంగాణకు పెట్టుబడులు వస్తున్నప్పుడు స్వాగతించడానికి ఇష్టం లేనివారు మౌనంగా ఉండండి. ఏ ఏ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నామో జాబితా, ఫోటోలు అన్నీ బహిరంగంగానే ఉన్నాయి. అటెన్షన్ సీకింగ్ డిజార్డర్ జబ్బుతో బాధపడుతున్న వారు చెబుతున్నది నిజమా. ప్రభుత్వం చెబుతున్నది నిజమా పరిశీలించుకోవచ్చు.

కీలకమైన ఈ నిర్ణయాలను యువతకు ముఖ్యంగా ప్రజలకు చేరవేయాల్సిన, చేరవేస్తున్న మీడియాకు

ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలంగాణలో టెంపుల్ టూరిజం, హెల్త్ టూరిజం, ఎకో టూరిజం

తెలంగాణలో టెంపుల్ టూరిజం, హెల్త్ టూరిజం, ఎకో టూరిజం రంగాలు అభివృద్ధి చెందడానికి రాబోయే కొద్ది రోజుల్లో ఒక విధానం ప్రకటిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు చెప్పారు. ఐటీ, ఫార్మా, మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగాలతో పాటు టూరిజం రంగాలు రాష్ట్రంలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. వీటిని అభివృద్ధి చేస్తే ఆదాయాన్ని పెంచుకోవడమే కాకుండా రాష్ట్రానికి ఒక గుర్తింపు, గౌరవాన్ని తెస్తాయని అన్నారు.

రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ దేవస్థానం మార్గంలోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకున్న ఎక్స్‌పీరియం పార్క్‌ను ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, కేంద్ర మాజీ మంత్రి, సినీ నటుడు చిరంజీవి గారు, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, సీఎం రమేశ్ గారు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి గారు, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య గారు, మల్‌రెడ్డి రంగారెడ్డి గారితో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు గార్లను, దుశ్చర్ల సత్యనారాయణ గార్లను సత్కరించారు.



ఈ సందర్భంగా సీఎంగారు మాట్లాడుతూ, "రాష్ట్రంలో విద్యార్థినీ విద్యార్థులందరూ తమ తల్లి పేరుతో ఒక్కొక్క మొక్కను నాటి సంరక్షించేలా కేంద్రం తీసుకున్న Ek Ped Maa Ke Naam కార్యక్రమం తరహాలో ప్రభుత్వం త్వరలోనే ఒక విధానం తీసుకొస్తుంది.

తెలంగాణలో సహజ వనరులు ఉన్నా ప్రభుత్వాలు ఇప్పటివరకు హెల్త్, ఎకో, టెంపుల్ టూరిజం రంగాలపై దృష్టి సారించలేదు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అద్భుతమైన ఆలయాలు ఉన్నప్పటికీ టెంపుల్ టూరిజం అభివృద్ధి చెందలేదు.

దేవాలయాలను దర్శించుకోవాలంటే తమిళనాడుకు లేదా ఇతర రాష్ట్రాలకు, ప్రకృతి సంపద, సహజ వనరులను చూడాలంటే మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు, హెల్త్ టూరిజంలో మరెక్కడికో వెళుతున్న పరిస్థితులు ఉన్నాయి.

కవాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కావొచ్చు, నల్లమల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కావొచ్చు, కొల్లాపూర్ అటవీ ప్రాంతంలో కృష్ణా నదీ జలాలు ప్రవహిస్తున్న ప్రాంతం గానీ, అక్కడ మందిరాలు.. ప్రకృతి సహజ వనరులకు కొదవ లేదు. వాటికి ఇవ్వాల్సినంత ప్రాధాన్యతను ఇవ్వలేదు.

వికారాబాద్ ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతోనే దావోస్‌లో ఒక సంస్థతో ఒప్పందం చేసుకోవడం ద్వారా ప్రభుత్వం ఒక అడుగు ముందుకువేసింది.

ఎక్స్‌పీరియం పార్క్‌ను నిర్మించిన రామ్‌దేవ్ రావు గారిని అభినందిస్తూ, ఇది ఏడాది, ఏడాదిన్నర తర్వాత ఒక అద్భుతమైన పర్యాటక క్షేత్రంగా మారుతుంది. తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి సాధించడానికి ప్రాతిపదికగా మారుతుంది."

# బ్రహ్మఖండం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలో స్కాంద పురాణం ఒకటి. ఎనభైఎనిమిది వేల ఒక వంద శ్లోకములతో కూడిన ఈ పురాణం పురాణాలలోకెల్లా అతి పెద్దది.
ఈ పురాణం మహేశ్వర, వైష్ణవ, బ్రహ్మ, కాశీ, అవంత్య, నగర మరియు ప్రభాస అనే ఏడు (7) ఖండాలుగా విభజింపబడింది. అందులో మూడవ భాగమైన 'బ్రహ్మ ఖండం' మూడు ఉపఖండాలుగా విభజింపబడింది.
ఇదివరలో మన చైతన్యం సంకల్పబలం పత్రికా పాఠకులకు 'కాశీ ఖండం' అందించిన ప్రముఖ రచయిత శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ గారు ఇప్పుడు 'బ్రహ్మఖండం' సమర్పిస్తున్నారు.
పాఠకులు ఈ పురాణ పఠన సదవకాశాన్ని వినియోగించుకుని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.

-ఎడిటర్

18.వ. అధ్యాయం


రామకుండం ప్రశంస .

అగస్త్య తీర్థంలో స్నానం చేసి రామకుండానికి చేరుకోవాలి. ఈ కుండాన్ని సేవిస్తే పాపం నశిస్తుంది.యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. దానం చేసిన ఫలితం వస్తుంది. ఈ రామకుండ ఇతి హాసం పుణ్య ప్రదం, పాతక నాశనం.

పూర్వం " సుతీక్ష్ణుడు" అను బ్రాహ్మణుడు ఉండేవాడు. అగస్త్యునకు శిష్యుడు. "రామచంద్ర" అను సరస్సు తీరంలో అనేక సంవత్సరాలు షడక్షర మంత్రంతో తపస్సు చేసాడు.

మనస్సులో రాముని ధ్యానిస్తూ ఉండేవాడు.

సుతీక్ష్ణుడు రాముని స్తుతించుట------------------




నమస్తే జానకీ నాధ

నమస్తే హనుమత్ప్రియ

నమస్తే కౌశికమునే ర్యాగరక్షణ తే

నమస్తే కౌసలేయాయ విశ్వామిత్ర ప్రియాయ చ

నమస్తే హరకోదండ భంజ కా&మర తే

మారీచాంతక రాజేంద్ర తాటకా ప్రాణ నూ

కబంధారే హరే తు భయం నమో దశరధాత్మజ

జామదగ్న్యజితే తుభ్యం ఖరవిధ్వంసినే నమః

నమః సుగ్రీవ నాధాయ నమో వాలి హరాయతే

విభీషణ భయక్లేశ హారిణే మలహారిణే

అహల్య దుఃఖ సంహర్త్రే నమస్తే భరతాగ్రజ

అంబోధి గర్వ సంహర్త్రే తస్మిన్ సేతుకృతే నమః

తారక బ్రహ్మణే తుభ్యం లక్ష్మణాగ్రజ తే నమః

రక్షః సంహారిణే తుభ్యం నమో రావణ మర్దినే

కోదండ ధారిణే తుభ్యం సర్వరక్షా విధాయినే

ఇతి స్తువన్మునిః సో&యం సుతీక్ష్ణో రామ మన్వహం.(10-18)

జానకీనాధా! హనుమత్ ప్రియ! కౌశికుని యాగం రక్షించిన వాడా! కౌశల్యా తనయా! విశ్వామిత్రునకుప్రియమైనవాడా! శివధనస్సు విరచినవాడా! దేవతలచే సేవింపబడిన వాడా! మారీచుని సంహరించిన వాడా! తాటకుని సంహరించిన వాడా! జమదగ్ని ని జయించిన వాడా! ఖరుని సంహరించిన వాడా! సుగ్రీవనాధా! వాలిని సంహరించిన వాడా! విభీషణునికి భయం పోగొట్టిన వాడా! అహల్య దుఃఖాన్ని పోగొట్టిన వాడా!భరతాగ్రజా! నీకు నమస్కారం" అని ప్రార్థించాడు. ఈ విధంగా ప్రతిరోజు స్తుతిస్తూ నిశ్చలభక్తితో ఉన్నాడు.

ఈవిధంగా సుతీక్ష్ణుడు తపస్సు చేస్తూ ఉండడం వలన అద్వైత విజ్ఞానం, వేద పరిజ్ఞానం,పరకాయ ప్రవేశం, ఆకాశగమన శక్తి, పాండిత్యం, జంతువుల భాష, మూడులోకాలు తిరిగే శక్తి, పదునాల్గులోకాలు తిరిగే శక్తి, సంపాదించుకొన్నాడు.ధర్మరాజు ఈ తీర్థాన్ని సేవించి

తాను అబద్ధం చెప్పిన దోషాన్ని పోగొట్టుకున్నాడు.

మహాభారత యుద్ధంలో ద్రోణుడుకి అర్జునికి యుద్ధం జరుగుతోంది. ద్రోణా చార్యుడు ఒక లక్ష, ఇరవై వేల ఏనుగులను,గుర్రాలను, సంహరించాడు. ధృష్టద్యుమ్నుడు ద్రోణాచార్యుని కొట్టాడు. ద్రోణుడు అగ్ని శిఖల వంటి బాణాలను విడిచి పెట్టాడు.ఆ బాణాల ధాటికి తట్టుకోలేక ధృష్టద్యుమ్నుడు యుద్ధరంగంనుండి వెళ్ళిపోయాడు.

" బ్రాహ్మణుడవై యుద్ధరంగంలో అనేకమందిని సంహరించావు. బ్రాహ్మణులకు అహింస ప్రధాన ధర్మం . ఏ కుమారుడుకోసం యుద్ధం చేస్తున్నావో ఆ కుమారుడు మరణించి యుద్ధభూమిలో పడి ఉన్నాడు" అని భీముని మాటలు విని ద్రోణాచార్యుడు ఆయుధాలు విడిచిపెట్టి ధర్మరాజు దగ్గరకు వచ్చి," ధర్మరాజా! నీవు సత్యవాదివి అని నమ్ముతున్నాను. నా కుమారుడు అశ్వత్థామ యుద్ధంలో మరణించాడు అని భీముడు చెప్పాడు. ఇది నిజమా? " అని అడిగాడు. యుద్ధభూమిలో అశ్వద్ధామ అనే ఏనుగు మరణించి పడి ఉంది. ధర్మరాజు ఆ ఏనుగును చూసి, " అశ్వద్ధామను భీముడు సంహా రించాడు" అని ధర్మరాజు చెప్పాడు. ఆ మాటవిని ద్రోణాచార్యుడు ఆయుధాలు విడిచిపెట్టి ప్రాయోపవవేశం చేసాడు. ద్రోణుని తల పట్టుకొని ధృష్టద్యుమ్నుడు నరికి వేసాడు. తండ్రి చనిపోయాడని తెలుసుకొని, అశ్వద్ధామ విచారించి, " నా తండ్రిని మోసగించి సంహరంచిన వానిని సంహరిస్తాను అని ప్రతిజ్ఞ చేసాడు.

పద్దెనిమిది రోజులు మహాభారత యుద్ధం పూర్తయింది. చనిపోయిన వారికి పరేతర కర్మలు ఆచరించారు. పాండవులు హస్తినాపురం చేరి, ధుతరాష్ట్రునికి నమస్కరించి, రాజమందిరం ప్రవేశించారు.ధర్మరాజుకి పట్టాభిషేకం చేయాలని నిర్ణయించారు. " ధర్మరాజా! ఈ పట్టాభిషేకానికి నీవు అర్హుడవు కాదు. ఆచార్యుని,శస్త్రాలు విడిచి పెట్టిన వాడిని సంహరించావు. కనుక నీవు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి" అని ఆకాశవాణి చెప్పింది.

" రాజ్యాభిలాషతో ఆచార్యుని సంహరించాను. ఈ పాపం పోవడానికి ఏమి చేయాలి? ఎక్కడికి వెళ్ళాలి, ఏమేమి దానాలు చేయాలి?" అని విచారిస్తున్నాడు. అక్కడకి వ్యాసుడు వచ్చాడు ధర్మ రాజు వ్యాసుని చూసి ఆనందంతో ఎదురువచ్చి, అర్ఘ్య పాద్యాదులు ఇచ్చి, ఉచితాసనంపై కూర్చోబెట్టి, తన సమస్యను వివరించాడు. " ధర్మ రాజా! విచారించకు నేను నీకు ఒక ఉపాయం చెబుతాను విను. దక్షిణ సముద్ర తీరంలో గంధమాదన పర్వతం ఉంది. దాని దగ్గర రామ తీర్థం ఉంది. అక్కడ స్నానం చేసినట్లయిన, పాపం నశించి, రాజ్యార్హత పొందుతావు. దానాలు అన్ని చేయి." అని వ్యాసుడు చెప్పగానే యుధిష్టురుడు ధౌమ్యుని తీసుకొని రామతీర్థం చేరుకున్నాడు. అక్కడ స్నానం చేసి, దానాలు చేసాడు. నెలరోజులు ఉపవాసం ఉండి రామతీర్థంలో స్నానం చేసాడు. పిండప్రదానాలు చేసాడు. " ఓ రాజా! నీపాపం నశించి పోయింది. నీవు రాజ్య పట్టాభిషిక్తుడవై రాజ్యాన్ని పాలించు" అని ఆకాశవాణి చెప్పింది. ధర్మరాజు ఆకాశవాణికి నమస్కరించి, సోదరులను తీసుకొని, హస్తినాపురానికి బయలు దేరాడు. ఈ అధ్యాయం చదివిన వారికి, విన్నవారికి పాపాలు నశించి, కైలాసానికి వెడతారు. పునర్జన్మ ఉండదు.

స్కాంద పురాణంలోని బ్రహ్మ ఖండంలోని సేతు మహాత్మ్యం లోని " రామ తీర్థ ప్రశంస" అను పద్దెనిమిదవ అధ్యాయాలు సమాప్తం.

# జ్యోతిర్లింగ యాత్ర

డా॥కె.రామానందం



డా॥కె.రామానందం

సహ్యాద్రి శీర్షే విమలే వసంతమ్ ` గోదావరి తీర పవిత్ర దేశే।

యద్దర్శనాత్ పాతక మాశునాశమ్ `ప్రయాతితం త్ర్యంబకమీశమీడే॥

స్వచ్ఛము, నిర్మలము అయిన సహ్యాద్రి పర్వతశిఖరం పైన గోదావరీ తీర పవిత్ర ప్రదేశంలో నివసించేవాడు. దర్శన మాత్రముననే అనేక జన్మ సంచితములైన పాపములను వెంటనే పోగొట్టువాడు అయిన త్ర్యంబకేశ్వరుని ప్రార్థించుచున్నాను.

త్ర్యంబకుడంటే మూడు కన్నులు కలవాడు శివుడు. జ్యోతిర్లింగాలలో ఒకటైన త్ర్యంబకేశ్వరం బ్రహ్మ విష్ణు మహేశ్వరులనే త్రిమూర్తులకు కూడా నివాసం కావడం విశేషం. శివ జటాజూటం నుంచి ఇక్కడి బ్రహ్మగిరికి చేరి ప్రవహించిన గోదావరి త్ర్యంబకేశ్వర మందిరంలో ఈ ముగ్గురు మూర్తులను సేవించుకుంటుంది. ఇచ్చట శివునిపై నిరంతరం గోదావరి సన్ననిధార అభిషేకిస్తున్న దృశ్యం ఊహించుకుంటేనే భక్తి పులకాంకితులమై పోతాం.



త్ర్యంబకేశ్వరం పురాణ ప్రసిద్ధి కలిగిన పావనస్థలం: శ్రీ త్ర్యంబకేశ్వర జ్యోతిర్లింగం ఇచ్చట పశ్చిమ కాశీగా పేరుపొందిన 'త్ర్యంబకేశ్వరం'లో ఉన్నది. నాసిక్ సెంట్రల్ బస్ స్టేషన్‌కు 29 కి.మీ దూరంలో సహ్యాద్రి పర్వతశ్రేణులలోని భాగమైన బ్రహ్మగిరి పర్వత ప్రాంతంలో ఉంది. ఈ క్షేత్రం సముద్ర మట్టానికి 4248 అడుగుల ఎత్తున ఉండుటచే



యాత్రికులు ఇచ్చటి ప్రకృతి సౌందర్యాన్ని తిలకించి మంత్రముగ్ధులవుతారు.

త్ర్యంబకేశ్వర్ లోని బ్రహ్మగిరి పర్వతంలోనే గోదావరి నది పుట్టింది. గోదావరి నది పుట్టుక విషయమై ఒక పురాణ గాథ ఉంది. గౌతముడు, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, అత్రి, వశిష్ఠుడు, కశ్యపుడు, జమదగ్ని అనువారు సప్త ఋషులుగా చెప్పబడుచున్నారు. వీరిలో ఒకరైన గౌతమ మహర్షి ఈ ప్రాంతంలో వెయ్యి సంవత్సరములు తపస్సు చేశారు. ఆ కాలంలో కొన్ని సంవత్సరములు తీవ్రమైన కరువు ఏర్పడిరది. కరువు కారణంగా మునులు, పశువులు, మృగాలు ఆ ప్రాంతమును వదిలి వెళ్ళిపోతుంటే గౌతమ మహర్షి వారి మీద కరుణతో వరుణ దేవుని ప్రార్థించాడు. వరుణుడు గౌతమునికి సాక్షాత్కరించాడు. గౌతముడు వరుణ దేవుని ఆ ప్రాంతంలో వర్షాలు కురిపించమని వేడుకుంటాడు. అయితే వరుణ దేవుడు భగవంతుని ఆజ్ఞ లేనందున తాను వర్షం కురిపించలేనని అయితే మునులు తమ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా ఒక చిన్న నీటి గుంటను సృష్టించి యిస్తానని, ఆ కుంటలోని నీరు ఎప్పటికీ అక్షయంగా ఉంటుందని గౌతమునికి చెబుతాడు. అందుకు ఆనందంతో గౌతముడు అంగీకరిస్తాడు. వరుణ దేవుడు సృష్టించిన ఆ గుంటలోని నీటితో మునులు తమ దైనందిన కార్యక్రమాలు చేసుకుంటుంటారు.


ఇలా ఉండగా ఒకరోజు ఆ కుంటలోని నీరు తీసుకునే విషయంలో గౌతమ ముని శి-






ష్యులకు, ఆ ప్రాంతంలోని మునిపత్నులకు వివాదం ఏర్పడుతుంది. వివాదాన్ని పరిష్కరించమని అహల్యాదేవిని అడుగుతారు. ''అహల్య దేవి ముందుగా కుంట దగ్గరకు గౌతమముని శిష్యులు వచ్చారు. కాబట్టి వారే ముందుగా నీరు తీసుకోవడం న్యాయం'' అని తీర్పు చెబుతుంది. అందుకు కోపించిన మునిపత్నులందరూ తమ తమ భర్తలతో ఏ విధంగానైనా సరే ఆ గౌతముని, అహల్యా దంపతులను ఆ ప్రాంతం నుండి వెళ్ళగొట్టమని పట్టుపడతారు. గత్యంతరం లేని ఆ మునులు గణపతి కోసం తపస్సు చేసి, గణపతి సాక్షాత్కారం పొందుతారు. గౌతమముని దంపతులు ఆ ప్రాంతం నుండి పంపి వేయమని గణపతిని కోరుతారు. గణపతి కోపంతో మీరందరు నీళ్ళు లేక కష్టపడుతుంటే చూడలేక మీ మేలు కోరి వరుణ దేవుని మెప్పించి నీటి కుంటను ఏర్పాటు చేసి మీకు ఉపకారం చేసిన గౌతమ మునికి ద్రోహం తలపెట్టడం మహా పాపం అని మందలిస్తాడు. కానీ ఆ మునులు పట్టు విడవకపోవడంతో గణపతి వారికి ఒక ఉపాయాన్ని చెప్పి అదృశ్యం అవుతాడు.

గౌతముడు ప్రతిరోజు ఉదయం స్నానానికి వెళ్ళే ముందు తన పొలంలో గుప్పెడు ధాన్యం గింజలు చల్లి వెళ్ళేవాడు. ఆయన



అనుష్టానం ముగింపు వచ్చేసరికి ఆయన సంకల్పానుసారం వరి ధాన్యం సిద్ధమయ్యేది. ఆ ధాన్యాన్ని దంచి బియ్యంగా చేసి అతిధి యజ్ఞం చేసేవాడాయన.

ఒకరోజు మునులు మాయగోవును సృష్టించి గౌతమముని పొలంలోకి వదిలి పెడతారు. అతిధులకు ఆహారం లేకుండా పోతుందని ఆ గోవును ఒక దర్బతో అదిరిస్తాడు. మాయ గోవు కావడం వల్ల ఆ దర్బ తగలగానే గోవు చనిపోతుంది. వెంటనే మునులందరూ వచ్చి గోహత్య చేసిన గౌతముడు అతని భార్యతో సహా ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్లాలని నిర్ణయిస్తారు.

గౌతముడు వారందరినీ క్షమించమని, గోహత్యకు ప్రాయశ్చితం చెప్పమని వేడుకుంటాడు. అప్పుడా



మునులు పరమేశ్వరుని శిరస్సు మీద ఉన్న గంగను ఆ గోవు మీదగా ప్రవహింపజేస్తే గోహత్యాపాతకం నివారణ అవుతుందని చెబుతారు. అప్పుడు గౌతముడు పరమేశ్వరుని అనుగ్రహం కోసం తపస్సు చేస్తాడు. ఆ తపస్సుకు సంతుష్టుడయిన ఆ పరమేశ్వరుడు గౌతమమునికి సాక్షాత్కరించి వరం కోరుకోమంటాడు. అప్పుడు గౌతముని కోరిక మేరకు పరమేశ్వరుడు గౌతముడు నివసించిన ప్రదేశంలో ప్రవహించమని గంగాదేవిని ఆదేశిస్తాడు. గంగా ప్రవాహం తన మీదుగా ప్రవహించగానే ఆ మాయ గోవు ప్రాణాన్ని పోసుకుంటుంది. అలా ప్రవహించిన గంగా గోహత్యాపాతకం నుండి గౌతముణ్ణి విముక్తి చేయడం వల్ల 'గోదావరి'యని, గౌతమునిచే తీసుకురాబడినది కనుక 'గౌతమిగంగ' అని పిలవబడుతున్నది. కలియుగాంతం వరకు గంగ భూమి మీద ప్రవహించాలని పరమేశ్వరుడు ఆజ్ఞాపిస్తాడు. అప్పుడు గంగాదేవి మీరు కూడా ఇక్కడే ఉండాలని వేడుకుంటుంది. అందుకు అంగీకరించిన పరమేశ్వరుడు ఇచ్చట స్వయంగా జ్యోతిర్లింగమై వెలిశాడు. అదే త్ర్యంబకేశ్వర జ్యోతిర్లింగం.

త్ర్యంబకేశ్వరంలో ఉన్న కొండలన్నింటిని బ్రహ్మగిరి పర్వతంగా పిలుస్తారు. సముద్రమట్టానికి 4248 అడుగులు ఎత్తులో గల ఈ పర్వతం సద్యోజాతి, వామదేవ, ఈశాన అఘోర, తత్పురుష అనే పంచ శిఖరాలతో అలరారుతున్నది. భక్తులు భక్తితో ఈ బ్రహ్మగిరికి ప్రదక్షిణ చేస్తారు.

గంగ గోదావరి జన్మస్థానమైన ఈ బ్రహ్మగిరి సాక్షాత్తు శివ స్వరూపం. 1908లో శ్రీ లాల్ చంద్, శ్రీ గణేశ్‌దాస్ అనే ఇద్దరు సేఠ్‌లు తమ ఖర్చుతో 500 మెట్లు కట్టించారు.





ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున వించుర్కర్ అనే భక్తునిచే ఇవ్వబడిన రథం మధ్యలో శ్రీ త్ర్యంబకేశ్వర పంచముఖ స్వర్ణ ప్రతిమనుంచి రత్నఖచిత మకుటంతో సహా ఊరేగింపు ఉత్సవం జరుగుతుంది. ఈ కిరీటాన్ని మందిరం ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం సందర్శనార్థం ఉంచుతారు.

ఈ మెట్లు ఎక్కితే గంగా ద్వారాన్ని చూడవచ్చును. గోముఖములోంచి గోదావరి సన్నని ధారగా నిరంతరం ప్రవహిస్తుంది. ఇక్కడ గౌతముడిచే ప్రతిష్ట చేయబడ్డ 108 శివలింగాలున్నాయి.

త్ర్యంబకేశ్వర మందిర సమీపంలో కుశావర్తకుండం ఉంది. గంగా ద్వారం నుండి బయలుదేరిన గంగ బ్రహ్మగిరి పర్వత పాదభాగం వద్ద గౌతముడు దర్భలతో చేసిన చిన్న గుండములో ప్రవేశిస్తుంది. దర్భలను 'కుశలు' అని కూడా అంటారు. అందువల్ల ఈ కుండం 'కుశావర్త తీర్థము'గా ప్రసిద్ధి చెందినది. భక్తులు ముందుగా ఈ కుశావర్తకుండంలో స్నానమాచరించి పక్కనే ఉన్న గోదావరి మాత దర్శనం చేసుకుంటారు.

త్ర్యంబకేశ్వర దేవాలయం సువిశాల ప్రాంగణంలో ఉంటుంది. అత్యంత గొప్పదైన శిల్పకళతో దేవాలయ శిఖరాలు అలరారుతుంటాయి. తూర్పు ముఖంగా ఉన్న దేవాలయ గర్భగుడిలో త్ర్యంబకేశ్వరుడు కొలువై ఉన్నారు. ఇచటి శివలింగం అన్ని దేవాలయాల్లోను ఉండే శివలింగంలా ఉండదు. పానవట్టం మధ్యలో రుబ్బురోలు మాదిరి లోపలి భాగంగా ఒక గుంట ఉంటుంది. ఆ గుంటలో మూడు చిన్నలింగాలు త్రికోణాకారంగా ఉంటాయి. ఈ మూడులింగాలు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు ప్రతీకలుగా చెప్పబడుతున్నాయి. ఈ విధంగా త్ర్యంబకేశ్వరుడు త్రిమూర్తి స్వరూపుడైనాడు. ప్రతీ పావుగంటకు ఈ శివలింగాలు పైకి నీరు ఊరుతుంది. ఆ నీటిని పురోహితులు ఎప్పటికప్పుడు తీసివేస్తూ ఉంటారు.

ప్రతి సోమవారం, కార్తీక పౌర్ణమి, శివరాత్రి పర్వదినాలలో శివుడి పంచముఖ స్వర్ణ ప్రతిమను కుశావర్త కుండంలో స్నానం చేయించబడి ఊరేగింపుతో మందిరానికి తీసుకొని రాబడి శివలింగం స్థానంలో ఉంచబడుతుంది.

త్ర్యంబకేశ్వరలింగం మీనరాశివారి జ్యోతిర్లింగం. ఈ రాశి అధిపతి గురుడు త్ర్యంబకేశ్వరుడు ఎప్పుడూ నీటి మధ్యలో ఉంటాడు. త్ర్యంబకేశ్వర దర్శనం. స్వామి చిత్రపటాన్ని పూజామందిరంలో ఉంచుకోవడం నిత్యం "సహ్యాద్రి శీర్షే విమలే వసంతం``` త్ర్యంబక మీశమీడే" అనే శ్లోకాన్ని పారాయణం చేయడం వలన సకల శుభాలు కలిగిస్తుంది.

త్ర్యంబకేశ్వరంలో యాత్రికులకు వసతి సౌకర్యాలు లభిస్తాయి. షిర్డి దర్శనానికి వెళ్ళిన భక్తులు త్ర్యంబకేశ్వర జ్యోతిర్లింగం, నాసిక్‌లను చూచి పునీతులౌతారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహానికి పాత్రలౌతారు. త్ర్యంబకేశ్వర దర్శనం మహద్భాగ్యం.

ఓం త్ర్యంబకేశ్వరాయ


# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు --7వభాగం

ముడుంబై వేంకటాచార్యులు

ఈ క్షేత్రాన్ని" శ్వేత వరాహ క్షేత్రం "అనికూడా పిలుస్తారని పద్మపురాణం తెలియ జేస్తోంది.దూర్వాస మహాముని ఆశ్రమంలో కిన్నెర దంపతులు ఆస్వామి వారి సేవ చేసుకుంటూ వారి ఆశ్రమంలో నే ఉండే వారు.ఒక నాడు దూర్వాస మహాముని ఆశ్రమం విడిచి బయటకు వెళ్లి నారు.. వెళ్ళి న పని పూర్తి అయిన తరువాత తిరిగి ఆశ్రమ మునకు చేరగా కిన్నెర దంపతులు సంసార సుఖము అనుభవిస్తూ కనిపించారు.దూర్వాసమహాముని కోపంతో వేంకటాచలం లో కిరాత దంపతులు గా తిరగమని శపించారు .ఆదంపతులు తమ తప్పు క్షమించమని ప్రార్థించగా వేంకటాచల ముసు స్వామి పుష్కరిణీ నదీ తీరాన శ్వేత వరాహస్వామి అనుగ్రహం తో మీశాప విమోచనం జరుగుతుందన్నారు.

కిన్నెర దంపతులు కిరాత దంపతులు గా మారి వేంకటాచల క్షేత్రము నందే చిన్న చిన్న పనులు చేసుకుంటూ లోటు లేకుండా నివశిస్తూ ఉన్నారు .ఆదంపతులకు ఒక కుమారుడు కలిగాడు .ఆ కుమారుడు చిన్ననాటి నుండి అతని తండ్రులకు ఎంతో సహకారం గా ఉంటున్నాడు. భగవంతుని అనుగ్రహంతో వరివిత్తనాలు లభించగా భూమి సాగు చేసి వరి విత్తనాలు చల్లి చేను చుట్టూ పంట రక్షణ కు ముళ్ళ కంచె వంటి వి ఏర్పాటు చేయగా వరి పంట చక్కగా పండింది.వడ్లు తినే పిచ్చుకలు(ఈ జాతి సెల్ టవర్ల కారణంగా చాలావరకూ అంతరించి పోయింది) వంటి పక్షులు తినకుండా పందిరి లా ఉండే



ఒక "మంచె "ఏర్పాటు చేసుకుని తాను లేదాతన కుమారుడు ఎవరో ఒకరు రక్షణ గా ఆమంచె పై ఉంటూ కాపలా కాస్తున్నారు.ఒక రోజు ఒక పెద్ద శ్వేత (తెల్లని) వరాహం తాను ఏర్పాటు చేసిన ముళ్ళ కంచె ను త్రోసి పంటను నాశనం చేయడం చూశాడు.అంత పెద్ద శ్వేతవరాహాన్ని తాను గతంలో ఎప్పుడూ చూడలేదు. గాన ఈవిషయాన్ని ఆ దేశ రాజు గారి వద్దకు వెళ్ళి విషయం విన్నవించాడు.వేంకటాచలం కొండ మీద అంత పెద్ద శ్వేతవరాహం అంటే. పరమాత్మ ఆ కొండ పై ఏదో ఒక రూపం లో సంచరిస్తూ ఉంటారని పెద్దల వల్ల విన్నాడు గాన ఇతడు చెప్పే వరాహం సాక్షాత్తు పరమాత్మే అనుకుని తనజాగర్త కొరకు తగిన ఆయుధము తీసు కుని కిరాతుని తో కలసి పంట చేను చెంతకు వెళ్ళడం జరిగింది.ఆరాత్రి శ్వేతవరాహం కొరకు ఎదురు చూస్తూనే ఉన్నారు. కొంతసేపు కిరాతుని తో పాటు రాజు "మంచె" నెక్కి వరాహస్వామి జాడ కోసం వెదుకు తున్నారు. అర్ధరాత్రి దాటింది. ఇంతలో పెద్ద శబ్దం చేసుకుంటూ పెద్ర వరా హం రాగానే రాజు కిరాతుడు దాని స్వరూపం, గొప్ప తేజస్సు చూసి దాని వెనుక పరుగులు తీశారు.చివరకు ఒక చిన్న పు ట్ట లోకి వెళ్ళడం చూశారు. పంట చేను వద్ద తాను చూసిన పెద్ద వరాహస్వరూప విషయాన్ని పెద్దలతో రాజు సంప్రదించగా వేంకటాచలం అసలు వరాహ స్వామి వారి దే గాన వరాహ స్వామి గురించి తపస్సు చేయమని రాజు కు చెప్పారు.పెద్దలు

(50వ పేజీ చూడండి)

## జర్నలిస్టుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి




### రాష్ట్ర వ్యాప్తంగా ముగిసిన జర్నలిస్టుల నిరసన - ధన్యవాదాలు తెలిపిన జర్నలిస్టుల సొసైటీ అధ్యక్షులు

జర్నలిస్టులు దీర్ఘకాలంగా అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ఆరోగ్య భీమా పథకం నుంచి, ఇండ్ల స్థలాల వరకు, చివరకు దాడులతో కూడా ఇబ్బందులు పాలవుతున్నారు. ప్రభుత్వాన్ని ఎన్నో సార్లు అభ్యర్థించినా తమ సమస్యలకు పరిష్కారాన్ని చూపించడం లేదు. గత ప్రభుత్వం ఊరించి ఉబ్బించింది . కానీ ఏమీ చేయలేదు. అయితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ లిచ్చి నెరవేరుస్తుందని ఆశ తో ఏడాది కాలంగా ఎదురు చూసారు జర్నలిస్టులంతా. కాలం కరుగుతోంది కానీ, జర్నలిస్టుల సమస్యలు అలాగే ఉండడంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, ఆయా అంశాలపై దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల అనేక సమస్యలతో పాటు తక్షణం పరిష్కరించాల్సిన పలు అంశాలపై సమావేశంలో చర్చించి తీర్మానాలు చేశారు. సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య గురువారం మీడియాకు విడుదల చేశారు. ప్రధానంగా ఇండ్ల స్థలాల సమస్య , కొత్త అక్రిడిటేషన్ కార్డులు. ఆరోగ్య భీమా పథకం, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ లో చేర్చడం, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల పరిష్కారానికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది .

జర్నలిస్టుల సమస్యలపై ఈ నెల 24 వ తేదీ ఉదయం 11 గంటలకు మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార ,పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయం (సమాచార భవన్) వద్ద జర్నలిస్టుల నిరసన ప్రదర్శన జరగాలని, అలాగే. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ, కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించాలని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించింది . జర్నలిస్టులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది . హైదరాబాదులో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య గత కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణ పై నివేదిక సమర్పించారు .

24 తేదీ ఉదయం 11 గంటలకు జర్నలిస్టు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హైదరాబాదులో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరగా జర్నలిస్ట్ మిత్రులంతా, రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో 10 గం.కే చేరుకొని వినతి పత్రాలు కలెక్టర్లకు సమర్పించి, నిరసన ప్రదర్శనను విజయవంతం చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నిరసన ప్రదర్శన విజయవంతం చేసిన జర్నలిస్టు మిత్రులకందరికి ధన్యవాదాలు తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, ఆనంద పరుస్తుందని జర్నలిస్టులంతా ఎదురు చూస్తున్నారు .

# "సిరివెన్నెల"తో నా అంతరంగం



రమా సోమయాజుల



"సిరివెన్నెల" తో నా అంతరంగం ********* నేను ఈ మధ్యకాలం లోనే "సిరివెన్నెల" గారి పాటలకు దగ్గరయ్యాను. అవి రచనలు కావు. భగవంతుని మాటలు. ఆపాటలు అతి సామాన్యంగా ఉన్నాయి. ఆయన మాటలతో గారడీ చేయలేదు.ఆయన భావన సుస్పష్టం. ఆయన హృదయం నుండి జాలువారిన మాటలు నా హృదయాన్ని తాకాయి. ఝల్లున నా హృదయంలో ఒక స్పందన కలిగింది. జడ పదార్థంలో భగవంతుడు నింపిన చైతన్యంలా అనిపించింది. నేను కొంతకాలం ఆయన భావాలతో నాభావాలను కలుపుకుంటూ గడిపాను.

చకోరపక్షిలా ఉన్న నా మనసుకు ఏదో తెలియని దాహం. దేనికో నా ఆరాటం. దేనికోసమో వెతుకుతున్న, పరితపిస్తున్న నాకు దొరికిన ముత్యమా ఆయన కవిత్వం అనిపించింది. ఆయన పాటలో వాడిన మాటలు, వాటికి సంబంధించి ఆయన ఇచ్చిన వివరణ, చాలామంది ప్రముఖులకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో ఆయన పంచుకున్న భావాలు, స్పందించిన విధానం గమనిస్తూ పోయాను. ఆయన భావాలతో నా భావాలను జత కలుపుతూ పోయాను. ఆయన మూడు వేలకుపైగా పాటలు రచించారు. నాకు స్పష్టంగా అర్థమైన విషయమేమిటంటే ఆయన వ్రాసిన పాటలు "ఆధేయం" అయితే వాటిపై ఆయన స్పందించిన తీరు "ఆధారం". ఆధారమే చైతన్యం, ఆధారమే ప్రాణం, ఆధారమే గమ్యం, ఆధారమే సర్వం. ఆధారమే లేకపోతే ఆధేయం ఎంత నిస్సారంగా ఉంటుందో అర్థమైంది. ఇతరుల ఆలోచనలకు, ఇతరులు చేసే పనికి,

ఇతరుల ఆవేదనకు- అంటే ఆ సన్నివేశాలకు ఆయన వంతుగా కృషిచేసి, ఒక సృజనాత్మకమైన ఉనికిని చప్పుడు లేకుండా ప్రవేశపెట్టి, ప్రాణం పోసి, చైతన్యాన్ని నింపి, ఏమీ ఆశించకుండా చిరు దరహాసంతో సంతృప్తి చెందారు. ఆయన "గంగావతరణం" విశ్వనాథ్ గారికోసమే వ్రాసారు. ఆయనకు అంకితంచేసి ప్రశాంతంగా కూర్చుండిపోయారు. ఉన్నచోటునుండి కదలకుండా ఆ రచన చేరవలసిన సమయానికి, చేరవలసిన వారికి చేరనే చేరింది. అందుకున్న విశ్వనాథ్ గారు స్పందించారు. కాని అది ఆయనకోసమే వ్రాశారు అన్నవిషయం ఆయనకు తెలియదు.

అప్పుడు ఆయన సీతారామశాస్త్రి గారికి ఒకలేఖ వ్రాశారు.ఆ విధంగా ఇద్దరూ ఒకరితో ఒకరు కలసినప్పుడు ఆయన కోసమే "గంగావతరణం" వ్రాసిన సంగతి చెప్పారు. రెండు మనసుల కలయిక అంటే ఇదేనేమో! రెండు హృదయాలు ఒకటవటమంటే ఇదేనేమో! వారిరువురిమధ్య ఉన్న బంధంవల్ల సినీ ప్రపంచానికే "సిరివెన్నెల" అయ్యారు!

నిత్య నూతన వసంతాన్ని ప్రకృతి మనకు ఏవిధంగా అందిస్తుందో అది ఒకరకంగా "బాహ్యం". వారు అంతరంగంలో వసంతాన్ని చూపించి అంతర్ముఖులు అయ్యారు. బయటనున్న వసంతాన్ని ఆస్వాదించాలంటే అంతరంగంలో తప్పనిసరిగా చైతన్యం కావాలి. వారు దివినుండి భువికి దిగివచ్చి సినీరంగమనే వేదికపై వారిపాత్రను అద్భుతంగా పోషించటంలో ఎంతమాత్రం రాజీ పడకుండా, వేదికకే వన్నె తెచ్చి, సంతోషంగా, సంతృప్తిగా, క్షేమంగా వారు వచ్చిన స్వస్థలానికి చేరుకున్నారు. వారే "సూత్ర దారులు", వారే "పాత్రధారులు".



శాస్త్రిగారి జీవితాన్ని పరిశీలిస్తూఉంటే నేను తెలుసుకున్న, నేను లోనైన అనుభూతి; నేర్చుకున్న విషయం:

ప్రపంచంలో నా ఉనికి ఎలా ఉండాలి? ప్రపంచంతో నేను మమేకమైనప్పుడు నేను ఏవిధంగా వ్యవహరించాలి? "ద్వైతం" నుండి "అద్వైతం" లోకి నేను వేసే అడుగులు ఎలా ఉండాలి? "నేను వేరు, ప్రపంచం వేరు" అనేది ద్వైతమైతే, "ఈ ప్రపంచమే నేనుగా మలచుకోవడం" అద్వైతం.


మీ పాటల ద్వారా ఆ అద్వైతాన్ని బోధించిన నవీన శంకరులా లేక వేదాన్ని, దాని సారాన్ని అందించిన నవీన వ్యాసులా మీరు, శాస్త్రిగారూ? కవితలో "సామవేద సారమిది" అని నన్ను కదిలించి, విరించి అంటే "నీ ప్రపంచానికి నీవే సృష్టికర్త" అని సున్నితంగా తెలియచేసిన మహానుభావా!

నీ భావాలకు నా శతకోటి వందనం. సహస్రకోటి నీరాజనం.

భగవంతుడు "వ్యక్తావ్యక్త స్వరూపుడు". వ్యక్తమైనప్పుడు మిమ్ములను ఈ కంటితో దర్శించలేకపోయాను. ఆనందించలేకపోయాను. అవ్యక్తంలో ఉన్న మిమ్మల్ని నా భావాలతో దర్శిస్తున్నాను, స్పృశిస్తున్నాను, స్మరిస్తున్నాను, పరవశిస్తున్నాను.

మహాకవి జాషువా గారు అన్నట్లు "సుకవి జీవించు ప్రజల నాల్కలమీద" అనేది వాస్తవమైతే మీ విషయంలో "విశ్వకవి నర్తించు ప్రజల మనోఫలకంబుపై" అనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

# గళ్ళ నుడికట్టు



## ఆధారాలు - అడ్డం


1) ఇదివరకు ఉత్తరాలు ఇలా మొదలయ్యేవి
6) కాశీ క్షేత్రం లోని అమ్మవారు
10)'మూర్తీభవించిన' త్రేతాయుగపురుషుడు
14) రీతిగా, అట్నుంచి
15) గాలి
17) అంకురము
18) దూది నుండి దారము తీయుట,అట్నుంచి
19) యిది వున్నవాళ్ళు మాట్లాడటానికి సంకోచిస్తుంటారు, అట్నుంచి
20) మొగవారికి ఇది అందమట,అట్నుంచి
23) గుండ్రనిది,అక్షరాలు తడబడ్డాయి
24) ఒక ఎర్రని పువ్వు
26) ఇదీ ప్రాణం పోకడ లాంటిదేట
29) అర్ధ భాగము, అట్నుంచి
32) వేటకుక్క
33) ఇందులో నీళ్ళు చూసి ముంతలోవి ఒలకబోసుకుంటామా?
34) భార్య
36) పిల్లనిచ్చిన ఆయన,అట్నుంచి
38) శ్రీరాముడి అక్క
39) మధ్యమ, నిషాదములు లేని రాగం
40) కావలి, అక్షరాలు తడబడ్డాయి
42) చిలుక నేస్తం, అట్నుంచి
44) ఎదురెదురుగా, అట్నుంచి
46) ... పరంపర అంటే వరుస గెలుపులు
48) క్రీడ
49) పత్రము
50) కాల్చుట
52) కరవాలము, అక్షరాలు తడబడ్డాయి
54) అది23 కము, అక్షరాలు తడబడ్డాయి
57) సూర్యుడు
59) దాహం
60) పొత్తు, అట్నుంచి
62) ఆదరమైన ఆహ్వానము, అట్నుంచి
65) సుఖము
66) ఒక ధాన్యము, అట్నుంచి
67) వెదురు
69) మీరు .. అంతగా చెప్పాలా?, అట్నుంచి
70) తోడు, అట్నుంచి
73) ఇరవైఅయిదు, అక్షరాలు తడబడ్డాయి
74) కోటి రతనాల వీణ .....
79) సంక్రాంతి తరువాత

80) ముడి విప్పనా?వద్దు,...,అట్నుంచి
81) అర్థించు
84) బలిమి
86) లోలోపల తపించు,అక్షరాలు తడబడ్డాయి
87) దెబ్బ
89) శమము
90) పండరీపురం లోని స్వామి
93) మనిషి ఎత్తు
95) కృష్ణుని ప్రేయసి, అట్నుంచి
96) చెవిటివాడు, అక్షరాలు తడబడ్డాయి
98) బంక,అక్షరాలు తడబడ్డాయి
99) పెద్దలకు టికెట్, పిల్లలకు .... ఉచితము
101) ప్రారంభం, అట్నుంచి
103) చీల్చబడినది
106) పుట్టు
108) దీర్ఘముగా అగు
109) వీరు కాదు,..!
113) కుట్ర
114) తుఫాను గాలి,అక్షరాలు తడబడ్డాయి
117) కదలు, అట్నుంచి
119) జాలము
120) గాలితాపున జలతారు ..... జారెనుక్రింద
121) రామదూత....బలధామ,అక్షరాలు తడబడ్డాయి
122) ఇంతేసంగతులు, .......

## ఆధారాలు - నిలువు

1) ఒట్టేనే
2) పెద్ద ఇల్లు
3) మొండి పట్టు, అక్షరాలు తడబడ్డాయి
4) ఆయన తన ...అభ్యర్థిపై వెయ్యి ఓట్ల మెజారిటీతో గెలుపొందారు,అక్షరాలు తడబడ్డాయి
5) దాటి, అట్నుంచి
7) ఇది జరిగింది నిన్న కాక .. ! , అట్నుంచి
8) గడ్డి కట్ట
9)... క్షేత్రములోని మహాబలేశ్వరుడు, అట్నుంచి
10) గుంజ
11) కిరీటము
12) రెండు ప్లస్ ఒకటి
13) యముడు, అట్నుంచి
16) కోతి, అక్షరాలు తడబడ్డాయి
21) అవును .. ! నాకు తెలీదులే!
22) వస్తువులు
25) అమ్మ వినిపించేది, అట్నుంచి
26) పద్ధతి
27) వ్యవసాయము
28) ధనము
30) వాకిటి క్రింది భాగము
31) ఓదార్పు
34) కూడ
35) వినయము, అట్నుంచి
37) తిరిగి
38) శంఖము ఊదేవాడు
39) కోరిక, అక్షరాలు తడబడ్డాయి
40) అశ్వము
41)వివేకానందుని గురువు శ్రీ...: పరమహంస
43) చదువుల తల్లి, అట్నుంచి
45) తిండి
47)..... సంకాశం, కాశ్యపేయం మహోద్యుతిం
49) ఋతువులు ఎన్ని?
51) ఆకాశం ... శూన్యం, అట్నుంచి
53) గడ్డిపోచతో సమానం, అక్షరాలు తడబడ్డాయి
55) తనలో తాను, అక్షరాలు తడబడ్డాయి
56) మనోహరము
57) సూర్యుని భార్య సంజ్ఞా దేవి
58) వంటల్లో వాడే ఆకు
61) అతిశయము
63) పోట్లాట,అక్షరాలు తడబడ్డాయి
64) గుర్రమెక్కి చేసేది
68) ఇది తీసేదాకా వధూవరులకు తొందరే, అట్నుంచి
71) మనమందరం అలవోకగా వాడే పదం
72) గాంధారి పెద్దకోడలు
74) ఓడ నడిపేవాడు
75) ఇది తీసుకుంటే కటకటాల వెనక్కే
76) .. విత్త మాన రక్షణల కోసం బొంకవచ్చుట, అట్నుంచి
77) విపత్తు
78) 'తిమిరంతో సమరం' రచించిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు విజేత
82) ఆవు
83) సిరిని ధరించినవాడు, అట్నుంచి
85) ఇది మనిషికి బంధువట!
88) పేరు చివర ఇది ఉంటే తెలుగువారని అనుకుంటారు, అట్నుంచి
89) రతీదేవి
91) గట్టి ముద్ద, అట్నుంచి
92) హైరాలీకి చల్లుకునేవి
93) ఒక గ్రహం, అట్నుంచి
94) వంట పూర్తైన తరువాత గడ్డి...వేస్తారు, అట్నుంచి
97) భార్య, అట్నుంచి
99) మొదటి రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర...
100) ఉదయము
102) .. లో షికారు కెళ్ళే, పాల బుగ్గల పసిడి
104) ప్రేమ కలిగినట్లు చేసే నటన, అక్షరాలు తడబడ్డాయి
105) ద్వారము, అట్నుంచి
107) చిహ్నము
110) చెవిలో మోగే పెద్దధ్వని, అట్నుంచి
111) ...లోని నవకముల దళమ్ముల నీ నయనమ్ముల బోలునటే
112) పశువుకు వేసేది, అట్నుంచి
115) గోదావరి ..., లంక మేత
116) చిన్న, అట్నుంచి
118) ఇనుప కడ్డీ
119) మాదిరిగా

## జనవరి నెల గళ్ళనుడికట్టు జవాబులు



---

# కలియుగ ప్రత్యక్షదైవం

(44వ పేజీ తరువాయి)

చెప్పిన విధంగా ముందుగా స్వామి పుష్కరిణిలో స్నానం చేసి రాజు అదే కొండ పై వరాహ స్వామి గురించి గొప్ప తపస్సు ప్రారంభించారు.ఎంంత తపస్సు చేసినా స్వామి అనుగ్రహం లభించక పోవడంతో రాజు మరణించాలను కున్నాడు .దాంతో వరాహ నరసింహ స్వామి ప్రత్యక్షమై నేను వరాహ రూపంలో నీవు చూస్తూ వుండగానే ఏ పుట్టలోకి వెళ్ళానో ఆ పుట్టలోనే నేను ఉన్నాను. ఆపుట్టపై పాలాభిషేకం తో మట్టి జాగర్తగా తొలగించి నా స్వరూపమును బయటకు తీసి విగ్రహరూపంలో ప్రతిష్టించమని స్వామి ఆదేశించగా. రాజు ఆవిధంగానే ఏర్పాటు చేయడం జరిగింది. కిరాత దంపతులకు శాప విమోచనం జరిగి కిన్నెర దంపతులుగా మారారు.

పూర్వం తిరుమల-తిరుపతి దర్శనానికి నడిచి మాత్రమే వెళ్ళాలి.ఆకొండపై అనేక పాములు,పులులు ,సింహాలు వంటి భయంకర జంతువులు అనేకం ఉండేవివట. భయస్తులు ఆస్వామి ని సేవించు కోడానికి వెళ్ళేవారు కాదు . ధైర్యవంతులు మాత్రమే తిరుమల తిరుపతి లో ఉండే చెట్లు జంతువులు అన్నీ దేవతా స్వరూపాలు గా భావించి ధైర్యంగా నడకదారి గుండా" గోవిందం నామం " పలుకుతూ తక్కువ మంది భక్తులు వెళ్ళి స్వామి ద ర్శనం చేసుకుంటూ ఉండే వారు. ఆ కారణంగా వరాహస్వామి దంపతులకు ఆరాధనా ది క్రియలు చేసేవారు లేక భూదేవి తనకు తానే స్వయంగా తన స్వామి కి ఆరాధనా ది క్రియలు జరపాలని వారి చుట్టూ మట్టి పుట్టలు పెరిగే టట్లు ఏర్పాటు చేసుకుని తాను స్వయంగా స్వామిని సేవించు కుంటూ ఉంటే "దూర్వాస మహాముని" కిన్నెర దంపతులను శపించి వారి ద్వారా వరాహ నారసింహ స్వామి నిఅందరూ దర్శించు కుని తరించే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది.అని పెద్దలు తెలియ జేస్తూ ఉంటారు.

(ఇంకా ఉంది)




సాయుధ దళాల శకటం




బీహార్ శకటం



TELANGANA RISING
76వ
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
ఈ సందర్భంగా
ప్రజా పాలనలో మరో ముందడుగు
4 సంక్షేమ పథకాలకు శ్రీకారం
రైతు భరోసా
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
ఇందిరమ్మ ఇండ్లు
కొత్త రేషన్ కార్డులు
ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం...